# అమరావతికి ఇన్ని అడ్డంకులేల..?

**మొదటి పేజీ తరువాయి**

కానీ నేటి నవ్యాంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలు పరిమితి దాటి ప్రజా స్వామ్య విఘాతం కలిగించే విదంగా ఉన్నాయా అన్న అనుమానాలు రేకెత్తించే విదంగా తయారు కావడం నవ్యాంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న నేటి ఖర్మనా అన్న భావన కలుగుతుంది. కారణం టిడిపి వైసిపి అధినేత ల మధ్య తలెత్తిన అంతర్యుద్ధం కారణంగా ఈ రాష్ట్రంలో అనేక రకాల రాజకీయ విభేదాలు ఏర్పడుతున్నాయని చెప్పక తప్పడం లేదు. అసలు ఈ రెండు పార్టీల అధినేతలు నిజంగా ప్రజా సమస్యలపై ,ప్రజలకొరకు ప్రజాహితం కోరి పంతానికి పోతున్నారా లేక వ్యక్తిగత భావజాలంతో ముందుకు సాగుతున్నారా అంటే భిన్నమైన సమాధానాలు వినిపిస్తున్నాయి. కారణం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాలుగు పదుల సంవత్సరాల రాజకీయ అనుభవం అటు ముఖ్యమంత్రి గా,ఇటు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు తన రాజకీయ ప్రస్థానం కొనసాగింపు ఉండగా వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తనయుడు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఒక పెద్ద వ్యాపార రాజకీయ వేత్తగా పరిణతి చెంది సొంత మీడియా ఏర్పాటు చేసుకున్న నేపధ్యంలో వైఎస్సార్ అకాల మరణం జగన్ కాంగ్రెస్ పార్టీని విభేదించి ఓదార్పు యాత్ర ఆ తరువాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం ఇలా ఉన్న తరుణంలో అక్రమాస్తుల కేసులో జైలు కెళ్లడం,రాష్ట్ర విభజన జరగడం బైటికి రాగానే ప్రత్యక్ష రాజకీయాలలో వచ్చి బలమైన ప్రతిపక్ష నేతగా ఎడగడం వైసీపీ ఎమ్మెల్యేలు 23 మందిని టిడిపిలో చేర్చుకుని మంత్రి పదవులు ఇచ్చి జగన్ పై అసెంబ్లీ సాక్షిగా విమర్శ,ప్రతివిమర్శ లతో కూడిన రాజకేయ యుద్ధ వాతావరణం ఏర్పడడం జగన్ పాదయాత్ర మొదలు పెట్టడడం 151 సీట్లతో ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ప్రతిపక్ష నేత ను అనుయాయులు గా ఉన్న వారి పై కేసులు పెట్టి జైలు కు పంపడం అప్పట్లో నే అమరావతి రాజధాని ఏర్పాటును వ్యతిరేకంగా మూడు రాజధానుల పేరిట వికేంద్రీకరణ కోసం పోరాటం చేయడం కేంద్రం రాష్ట్ర పరిస్థితులపై స్పష్టమైన వైఖరి వెల్లడించక పోవడం అమరావతి రైతుల ఉద్యమం ఇలా ఒకటి కాదు రెండు కాదు ఈ ఇద్దరు అధినేతల మధ్య రాజకీయ పరమైన అంశాల కంటే వ్యక్తిగత దూషణలు, ఆఖరికి ఎవరికి వారు వారి వారి కుటుంబాలను సైతం రోడ్డుకు ఈడ్చే పరిస్థితి తెచ్చుకుని ప్రజాక్షేత్రం లో నిలబడి పోయారన్నది నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల్లో బాగా నాటుకుపోయింది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏర్పడిన రాజకీయ పరిస్థితి చూస్తే తమిళనాట ఒక నాడు అధికారం లో ఉన్న వారు ప్రతిపక్ష పార్టీని జైలుకు పంపే సంస్కృతి ఉండేది. అది కాస్త అక్కడ సర్దుబాటు అయ్యి వైఎస్ జమాన నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదలైన రాజకీయ వైరుధ్యాలు నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం తరువాతి అవి తారాస్థాయికి చేరాయని చెప్పడంలో సందేహం లేదు. అయితే నవ్యాంధ్రప్రదేశ్ ఆవిర్భావం తరువాత అప్పుల్లో, రాజదాని లేని రాష్ట్రానికి నిధులు నియామకాలు ఇచ్చి ఆదుకోవాల్సిన కేంద్రం మట్టిని ఇచ్చి చేతులు దులుపుకోవడం కారణంగా రాజదాని నిర్మాణం కోసం బంగారు పొలాలను ఇచ్చిన రైతుల ఆశల ఆడియాసలు అవ్వవడమే కాకుండా ప్రపంచ స్థాయి రాజదానిగా నిర్మించాలన్న ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం కు నిధుల కొరత ఏర్పడింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన అమరావతి నిర్మాణం పై ఆనాడు ఈనాటి మాటే అనడం రాజధాని లేని రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ మిగిలిపోయింది.గత సార్వత్రిక ఎన్నికల్లో మళ్ళీ ఎన్డీఏ కూటమి సారధ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన ఉన్నా కేంద్రం అమరావతి కి చట్టబద్దత కల్పిస్తూ రాజపత్రం జారీచేసిందే తప్ప అమరావతి నిర్మాణం కోసం కనీసం అవసరమైన మేర కాక పోయిన అమరావతి రూపురేఖలు మారడానికి నిధులు కేటాయింపు చేయడం లేదు. ఇలా అమరావతి నిర్మాణం పురిటి నొప్పులు భరించి ప్రసవవేదన నుండి బైటికి వచ్చే లోపు ముఖ్యమంత్రి ఇప్పుడున్న 33 వేల ఎకరాల భూమి సరిపోదని మరో 50 వేల ఎకరాల భూ సమీకరణకు ముందుకు సాగడం ఇక అమరావతి ఆగడం ఖాయమనే భావనను ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లో కి బలంగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి తోడు మూడు రాజధానులు ప్రతిపాదనలు పక్కన బెట్టిన ప్రతిపక్ష .నేత జగన్ మావిగన్ అనే కొత్త కోణాన్ని తెరమీదికి తీసుకుని వచ్చి నవ్యాంధ్రప్రదేశ్ ప్రజల్లోకి అమరావతి నిర్మాణం అనేది అనకొండ లాంటిదని ప్రతిపాదనలు చేస్తుండడంతో అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శ ప్రతివిమర్శ లనేవి ప్రజాహితం పరిధి దాటి పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ కే ప్రమాదం పరినమిల్లేంత స్థాయికి చేరిపోతున్నాయి.ఈ నేపధ్యంలో రాజధాని ప్రాంతంలో ఉన్న కొంతమంది వైసీపీ సానుభూతి పరులు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిని మంగళవారం కలిసి అమరావతి భూముల విషయంలో తమ వ్యతిరేకతను వ్యక్తం చేయడం మండే అగ్గికి ఆజ్యం పోసినట్టు అయ్యిందిగా అన్న ఆలోచన ప్రజల్లో నుంచి పుట్టుకొస్తుంది.రెండేళ్ళ కూటమి పాలనలో క్వాంటం ,అంతర్జాతీయ బ్యాంకుల ఏర్పాటూ,ఏఐ టెక్నాలజీకి ఇలా ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన సంస్థలు ఏర్పాటు ఓ వైపు ముందుకు సాగుతూ ఉండగా ఇలా రాజకీయ పరమైన విభేదాలు స్థాయి మించి పోవడం ఈ రాష్ట్ర ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి దాపురించక పోతుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మార్పు వైపు అడుగులు వేస్తే అమరావతి నిర్మాణం అనేది అంపసయ్యకు చేరి నేడు సుందరీకరణకు చేరవుతున్నది పిచ్చి మొక్కలతో దర్శనం ఇస్తుందా అన్న భిన్నమైన భావజాలం ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే భాగస్వామ్యం లో ఉన్న కూటమి ప్రభుత్వానికి కేంద్రం నిధులు కేటాయించి అమరావతి అభివృద్ధికి అండగా ఉండక పోతే భావితరాలకు రాజధాని అమరావతా లేక మావిగన్ నా అన్న ఆలోచన లో పడక తప్పదు.చూడాలి ఆంధ్రుల అమరావతి చివరికి ఎలా పరిభ్రమణం చెందుతుందో..

# భారత్ సహా 54 దేశాలపై అమెరికా అదనపు సుంకం

వస్తువుల దిగుమతిని అడ్డుకోవడంలో విఫలమయ్యాయనే కారణంతో పలు దేశాలపై అ భారత్ సహా 54 దేశాలపై 12.5 శాతం అదనపు సుంకాలు (టారిఫ్‌లు) విధించాలని యుఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యు ఎస్ టి ఆర్) ప్రతిపాదించింది. బలవంతపు శ్రమతో కూడిన ఉత్పత్తులపై నిషేధాన్ని సమర్ధవంతంగా అమలు చేయని 60 దేశాలపై సెక్షన్ 301 కింద జరిపిన పరిశోధనల ఆధారంగా ఈ టారిఫ్ లు విధించనున్నట్లు యు ఎస్ టి ఆర్ జేమిసన్ గ్రీర్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములు బలవంతపు శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోకపోవడం ఆమోదయోగ్యం కాదని, దీంతో అమెరికా కార్మికులు ప్రపంచవ్యాప్తంగా అసమానమైన పోటీని ఎదుర్కోవాల్సి వస్తోందని అన్నారు. ఈ అసమానతలను ఇకపై సహించేది లేదని అన్నారు. అయితే భారత్ ఈ ఆరోపణలను భారత్ తిరస్కరించింది. ఈ దర్యాప్తును నిలిపివేయాలని భారత ప్రతినిధులు అమెరికాను కోరారు. ఇటువంటి అంశాలను ప్రస్తుతం జరుగుతున్న ద్వైపాక్షిక చర్చల పరిధిలోనే పరిష్కరించుకోవాలని కోరారు. అమెరికా నివేదిక ప్రకారం భారత్, చైనా, జపాన్, బ్రెజిల్, ఆస్ట్రేలియా,యుకె, సౌదీ అరేబియా సహా 54 దేశాలపై 12.5శాతం అదనపు సుంకాన్ని విధించనుంది. కెనడా, ఈక్వెడార్, యూరోపియన్ యూనియన్, ఇండోనేషియా, మెక్సికో, పాకిస్తాన్ వంటి 6 దేశాల ఆర్థిక వ్యవస్థల్లో ఇటువంటి నిషేధం ఉన్నప్పటికీ, వాటి అమలు సరిగ్గా లేనందున వాటిపై 10 శాతం అదనపు సుంకాన్ని ప్రతిపాదించింది.

# డీఎస్సీ-2025 పై సీబీఐ విచారణ జరగాలి

వారి తరపున పార్టీ నుంచి న్యాయ పోరాటం చేస్తామన్న ఆయన అందుకోసం లీగల్ ప్యానెల్ ఒకటి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి రాగానే, కమిషన్ వేసి విచారణ జరిపిస్తామని, అన్యాయానికి గురైన అభ్యర్థులకు అవసరమైతే అదనపు పోస్టులు ఇస్తామని పార్టీ కేంద్ర కార్యాలయంలో తనను కలిసి, తమ బాధ చెప్పుకున్న పలువురు డీఎస్సీ--2025 అభ్యర్థులకు భరోసా ఇస్తూ శ్రీ వైయస్ జగన్ వివరించారు.



**ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే”**

వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే, 2019లో గాంధీ జయంతి నాటికి 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చినా, ఎక్కడా, ఏ వివాదం రాలేదు. అంత పారదర్శకంగా పరీక్ష నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసి ఉద్యోగాలు ఇచ్చాం. అదే చంద్రబాబుగారు కేవలం 16 వేల ఉద్యోగాల్లో ఇన్ని అక్రమాలు, అవకతవకలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అందుకే మీ తరపున న్యాయపోరాటం చేస్తాం. మీకు ఖర్చు లేకుండా, మేమే భరించి, కోర్టులో పోరాడతాం. స్పోర్ట్స్ కోటా పేరిట మొదట ఒక జీఓ ఇచ్చారు. ఎలాంటి పరీక్ష అవసరం లేదని, కేవలం సర్టిఫికెట్ల ఆధారంగా ఇస్తామని చెప్పారు. ఆ తర్వాత వారు ఇష్టం వచ్చినట్లు భర్తీ చేసి, స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఆ తర్వాత మరో జీఓ జారీ చేసి, ఆ కోటాలో కూడా అభ్యర్థులు ఇక నుంచి పరీక్ష రాయాలని, ఇతర అర్హతలు కూడా కలిగి ఉండాలని నిర్దేశించారు. అంటే తమ పని పూర్తి చేయగానే, మళ్లీ నియమావళి మారుస్తూ మరో జీఓ ఇచ్చారు. డీఎస్సీ నిర్వహణలో ఎక్కడా పారదర్శకత లేదు. ఇష్టారాజ్యంగా వ్యవహరించి, ఉద్యోగాలు అమ్ముకున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రేపు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం రాగానే, డీఎస్సీ--2025లో అక్రమాలపై విచారణ జరిపిస్తాం. కొంచెం ఓపిక పట్టండి. ఇప్పుడు సీబీఐ విచారణకు గట్టిగా డిమాండ్ చేస్తున్నాం. మూడేళ్ల తర్వాత మన ప్రభుత్వం రాగానే, మీ స్పెసిఫిక్ కేసుల మీద ఒక కమిషన్ వేసి విచారణ జరిపిస్తాం. అలా మీకు న్యాయం జరిగేలా చూస్తాం. పోరాడితేనే న్యాయం జరుగుతుంది. న్యాయం ఆలస్యం కావొచ్చు. కానీ జరగకుండా ఉండదు.

1:1 పద్ధతిలో పిలిచి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా పూర్తి చేసి, రిజెక్ట్ చేయడం ఒక తప్పు. రెండో అనైతికం ఏమిటంటే.. ఏ పరీక్ష రాయకుండా స్పోర్ట్స్ కేటగిరీ అని చెప్పి, వారికి ఉద్యోగాలు ఇవ్వడం కోసం మీకు అన్యాయం చేశారు. ఆ పని చేయగానే, గేట్లు మూసి, మరో జీఓ ఇచ్చారు. ఇంత కంటే దగా, మోసం మరోటి ఉంటుందా?

జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ వచ్చిన అభ్యర్థికి ఉద్యోగం ఇవ్వలేదు. ఎందుకంటే, అతడు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాలేదని చెప్పారు. కానీ అదే అభ్యర్థి తనకు ఉద్యోగం ఇవ్వలేదని కోర్టుకు వెళ్లాడు.

పరీక్షకు ముందే పేపర్లు లీక్ చేయడం, ఆ తర్వాత ఇష్టానుసారం జీఓలు జారీ చేయడం, మళ్లీ 1:1 పద్ధతిలో సర్టిఫికెట్లు వెరిఫై చేసినా, అన్నీ కరెక్టుగా ఉన్నా ఉద్యోగాలు ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఇంకా మెరిట్ వాళ్లను కాకుండా కింద ఉన్న వారికి ఇవ్వడం, వాటిపై గ్రీవెన్స్ సెల్‌లో ఇస్తే, వాటిపై స్పష్టమైన సమాధానాలు చెప్పకపోవడం ఇవన్నీ జరిగాయి.

మీరంతా క్వాలిఫైడ్. కాబట్టే మీకు కాల్ లెటర్స్ కూడా వచ్చాయి. మిమ్మల్ని 1:1 పద్ధతిలో ఇంటర్వ్యూకు పిల్చి కూడా అన్యాయం చేశారు. రెండు జీఓలు జారీ చేసి, ఇష్టానుసారం ఉద్యోగాలు ఇచ్చారు. స్పోర్ట్స్ కోటా అని చెప్పి, ఏ అర్హత లేకపోయినా, టెట్ క్వాలిఫై కాకపోయినా, ఉద్యోగాలు ఇచ్చారు. అలా వారు అనుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చిన తర్వాత, మళ్లీ జీఓ ఇచ్చి, స్పోర్ట్స్ కోటాలో భర్తీకి కూడా అన్ని అర్హతల ఉండాలని, టెట్ క్వాలిఫై కావాలంటూ మరో జీఓ జారీ చేశారు.

మావైపు నుంచి మీకు పూర్తి అండగా ఉంటాం. మాకు ఇద్దరు టీచర్ ఎమ్మెల్సీలు ఉన్నారు. విద్యార్థి విభాగం ఉంది. లీగల్ టీమ్ ఉంది. వారితో ఒక ప్యానెల్ ఏర్పాటు చేసి, మీ తరపున కోర్టులో వేసి పోరాడతాం. మూడేళ్ల తర్వాత మన ప్రభుత్వం రాగానే ఒక కమిషన్ వేసి, పూర్తి విచారణ జరిపించి, మీకు న్యాయం జరిగేలా చూస్తాం. అప్పటి వరకు ఈ మూడేళ్లు న్యాయపోరాటం కూడా మీ తరపున కొనసాగిస్తాం.

మీ అందరికీ ఒకటే హామీ. పోరాడితేనే నిలబడగలుగుతాం. దేవుడి దయ వల్ల మూడేళ్ల తర్వాత మనం అధికారంలోకి వస్తాం. మనం అధికారంలోకి రాగానే, కమిషన్ ఏర్పాటు చేసి, మీ కేసులన్నీ విచారించి, న్యాయం చేస్తాం. ఆ దిశలో అవసరం అయితే అదనపు పోస్టులు కూడా క్రియేట్ చేస్తాం. 1998 డీఎస్సీలో అన్యాయం అయిపోయిన వారికే న్యాయం చేశామని, కాబట్టి డీఎస్సీ--2025లో అన్యాయానికి గురైన అభ్యర్థులకు కూడా న్యాయం చేస్తామని వైయస్ జగన్ వివరించారు.

# యూరియా వాడకం తగ్గితే మెరుగ్గా ప్రజారోగ్యం

ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... ‘ఆరోగ్యానికి మించిన ఆస్తి ఉండదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్ల రూపాయలున్నా, భవంతులు ఉన్నా, ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. ప్రభుత్వం త్వరలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనుంది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టును చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్నాం. ఇది కంప్లీట్ హెల్త్ కేర్ ప్రోగ్రాం. ప్రతీ ఒక్కరికి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తున్నాం. అత్యుత్తమ వైద్య విధానాలను ప్రజల ఇళ్ల దగ్గరకే అందుబాటులోకి తెచ్చేలా సంజీవని పని చేస్తుంది. ప్రిడెక్టివ్, ప్రెవెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. 42 రకాల వైద్య పరీక్షలు ఇంటి దగ్గరే చేస్తాం. ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రులకు రావాలనే అంశాలను కూడా సంజీవని ద్వారా ప్రజలకు గైడ్ చేస్తాం. త్వరలో యూనివర్సిల్ హెల్త్ పాలసీ తీసుకొస్తున్నాం. ఒకొక్కరికి రూ.2.50 లక్షల విలువైన వైద్యం ఉచితంగా అందిస్తాం.’ అని



ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి రాకూడదు :** ‘తినే తిండి, మన పరిసరాలు, మన ఆలోచనా విధానం చాలా ముఖ్యం. ప్రభుత్వం ఎన్ని వైద్య సేవలు అందించినా, ఆసుపత్రులు కట్టినా ప్రజలు సరైన ఆహార నియమాలు పాటించాలి. అప్పుడే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి పనికొస్తాయి. ఫుడ్ మెడిసిన్... కిచెన్ ఫార్మసీ. మనం తినే ఆహారమే మనల్ని రక్షిస్తుంది. ఒకప్పుడు కావాల్సిన పంటలను ఎరువులు లేకుండా పండించారు. కానీ ఈ రోజు మొత్తం యూరియా వాడుతున్న ఆహారం తీసుకుంటున్నాం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తెలిసీ తెలియక ఎక్కువగా క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కారణంగా చాలా మందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.’ అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రంలో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందిస్తాం :** ‘హైదరాబాద్‌లో ఒకప్పుడు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు ఇతర చిన్న ఆసుపత్రులు మాత్రమే ఉండేవి. హైదరాబాద్‌లో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు... నాడు హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేశాం. దేశంలో ఎక్కడి నుంచైనా ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ట్రీట్మెంట్ చేయించుకునే పరిస్థితి నెలకొంది. ఏపీని అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. బెస్ట్ హాస్పటళ్లను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. టెక్నాలజీతో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్ తరహాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు... మెరుగైన వైద్య చికిత్సల కోసం అమరావతికి వచ్చేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలి. ప్రజలకు వైద్యారోగ్య సేవలు అందించే విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చక్కగా పని చేస్తున్నారు. టెక్నాలజీని వైద్యారోగ్య రంగానికి అనుసంధానం చేసేలా సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారు. ఇక లలితా హాస్పటల్స్ ఇక్కడ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కాకుండా... అమరావతిలో ఆస్పత్రిని నెలకొల్పిన యజమాన్యాన్ని అభినందిస్తున్నాను. దశాబ్దాలుగా వైద్య రంగంలో లలితా గ్రూప్ ఉంది. గుంటూరులో ఇలాంటి అత్యాధునిక ఆసుపత్రిని ప్రారంభించుకోవడం సంతోషకరం. బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేస్తే దానికి తిరుగుండదు అనడానికి లలితా ఆసుపత్రి ఒక నిదర్శనం. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత కలగాలి... అప్పుడే ఏ వ్యవస్థకైనా మనుగడ. ఏడు ఎకరాల్లో 600 పడకలతో లలితా ఆసుపత్రి ఏర్పాటైంది. 32 విభాగాలకు సేవలందించే ఏకైక సెంటర్. కార్డియాలజీ, న్యూరాలజీ, జాయింట్ రీప్లేస్మెంట్ వంటి సేవలను ఇక్కడ అందిస్తారు. ల్యాండ్ మార్క్ సంస్థగా లలితా ఆసుపత్రి మారుతుంది.’ అని ముఖ్యమంత్రి అన్నారు.

# డిఎస్సీ 2025ను అత్యంత పారదర్శకంగా నిర్వహించాం

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** డిఎస్సీ 2025ను ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిందని రాష్ట్ర హోం శాఖామాత్యులు వంగలపూడి అనిత అన్నారు.ఏపీ సచివాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రజలకు జవాబుదారిగా పని చేస్తుందని తెలిపారు.గత ప్రభుత్వం కనీసం ఒక్క డిఎస్సీ ని కూడా నిర్వహించ లేకపోయిందని ఎన్నికలకు 60 రోజుల ముందు డిఎస్సీ నోటిఫికేషన్ కేవలం 6100 పోస్ట్ లతో వేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.కాని మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మెగా డిఎస్సీ నిర్వహించారని తెలిపారు.8 సంవత్సరాల నిరీక్షణ అనంతరం కూటమి ప్రభుత్వం మెగా డిఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తే ఇప్పుడు దాదాపు 8, 9 నెలల తరువాత రాద్ధాంతం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నో డిఎస్సీలు సమర్థవంతంగా నిర్వహించారని, ఆయా డిఎస్సీల ద్వారా ఇప్పటి వరకు దాదాపు 2 లక్షల మంది ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తున్నారని మంత్రి అనిత గుర్తు చేశారు.వాస్తవంగా రాష్ట్రంలో సుమారు 3.11లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉంటే వారిలో 60 శాతం మంది ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే ఉద్యోగాలు సాధించారన్నది తేటతెల్లం అవుతుందని పేర్కొన్నారు. అంతెందుకు తాను సైతం 2001లో డిఎస్సీ ద్వారానే ఉపాధ్యాయురాలిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించానని 12 సంవత్సరాల సర్వీసు తర్వాత రాజీనామా చేసి రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు.అందుకనే నా అనుభవంతో చెబుతున్నాను డిఎస్సీ నోటిఫికేషన్, ఎంపిక ప్రక్రియ, పోస్టింగ్స్ ఎలా జరుగుతాయో నాకు తెలుసని స్పష్టం చేశారు.ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా డిఎస్సీ నిర్వహణ జరుగుతుందన్నారు.డిఎస్సీ 2025 నిర్వహణకు ప్రభుత్వం 240కి పైగా కోర్టు కేసులు దాటుకుని సుమారు 148 రోజుల్లోనే రికార్డు స్థాయిలో 16,347 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రక్రియ ప్రారంభించిందని చెప్పారు.అంతేకాకుండా 15వేలకు పైగా టీచర్ పోస్ట్ లు అతి గౌరవంగా వారికి అందించడం జరిగిందన్నారు.

ఒకసారి ఆలోచిస్తే డిఎస్సీ నోటిఫికేషన్ వచ్చిన నాటి నుండి అభ్యర్థులు తమ కుటుంబాలకు దూరంగా ఎక్కడో సుదూర ప్రాంతాల్లో కోచింగ్ తీసుకుని మరీ సిద్ధం అవుతారన్నది వాస్తవమని అన్నారు.నెలలు సంవత్సరాల తరబడి శిక్షణ పొంది పరీక్ష వ్రాసి ఎంపికై సగౌవరంగా ఉద్యోగంలో చేరతారన్నది నిజమని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి తన చేతుల మీదుగా డిఎస్సీ అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్ లు అందించి దిశానిర్ధేశం చేశారని గుర్తు చేశారు.ఒక ఎమోషనల్ బాండింగ్ ఉన్న డిఎస్సీ పై అవాకులు చవాకులు పేలడం దారుణమన్నారు.నిబంధనల మేరకు డిఎస్సీ నిర్వహించి మూడు స్థాయిల్లో గ్రీవెన్స్ నిర్వహించి, గ్రీవెన్స్ లో 34 వేలకు పైగా గ్రీవెన్స్ వస్తే వాటి అన్నింటిని పరిష్కరించి ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా డిఎస్సీ నిర్వహించామన్నారు.అత్యంత పకడ్బందీగా టీసీఎస్ ద్వారా దాదాపు 43వేల ప్రశ్నలను సిద్ధం చేసి మరీ డిఎస్సి నిర్వహించామన్నారు.

స్పోర్ట్స్ కోటా కింద 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని మంత్రి అనిత తెలిపారు. 3 శాతం రిజర్వేషన్ అంటే 421 పోస్టుల భర్తీ ప్రక్రియను ప్రారంభించారని అయితే కేవలం అర్హులు 382 మందిని మాత్రమే భర్తీ చేయడం జరిగిందన్నారు.ఎంపికైన వారి సర్టిఫికెట్లను పబ్లిక్ డోమైన్ లో కూడా పెట్టడం జరిగిందని అవసరమైన వారు వాటిని పరిశీలించుకోవచ్చని అన్నారు.స్పోర్ట్స్ కోటా అయినా విద్యార్హతలు మాత్రం తప్పని సరి అని అవి కూడా 15 మంది సభ్యుల బృందం పరిశీలించి మరీ ఎంపిక చేయడం జరిగిందన్నారు.స్పోర్ట్స్ కోటాకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల క్రీడా సర్టిఫికెట్లను ఫెడరేషన్ లు,అసోసియేషన్ లకు పంపించి వెరిఫై చేసి ఆ తర్వాత హరిజంటల్ రిజర్వేషన్ ప్రకారం ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు. బ్రిడ్జి స్పోర్ట్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధనలకు లోబడే ఆథరైజ్డ్ గా తీసుకోవడం జరిగిందన్నారు.బ్రిడ్జి స్పోర్ట్స్ ను ఏషియన్ గేమ్స్ 2018, 2022లో కూడా నిర్వహించారన్నారు. ఇందులో ఇండియా కు కాంస్య పతకం సైతం వచ్చిందన్నారు.గత ప్రభుత్వం గ్రూప్-1 ను అనేక అవకతవకలతో నిర్వహించి అభాసుపాలయిందని అటువంటి సంఘటనలు చంద్రబాబు పాలనలో ఒక్క సంఘటనైనా చూపాలని మంత్రి అనిత డిమాండు చేశారు.

# మీ సేవలను భారత్ లో విస్తరించండిలి

వాయిస్ రికగ్నిషన్ & బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారతదేశ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల్లో ఇంటిగ్రేట్ చేసేలా సాంకేతిక సహకారం అందించండి. భారత్ లో పెద్దఎత్తున మున్సిపల్ కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా స్బేర్‌బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్, డిజిటల్ సేఫ్టీ సిస్టమ్‌లను విస్తరించండి. ప్రపంచస్థాయి సాఫ్ట్ వేర్, ఏఐ ఇంజనీర్లకు వేగంగా శిక్షణ ఇవ్వడానికి, స్బేర్ బ్యాంక్ యొక్క గేమిఫైడ్, పీర్-టు-పీర్ “స్కూల్ 21” కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యా కేంద్రాలలో ఏర్పాటుచేయండి. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూరప్రాంతాలకు రూపాయి- రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలి” అని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

స్బేర్‌బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ స్పందిస్తూ... తమ బ్యాంక్ భారత్ లోని న్యూఢిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. బెంగళూరు లోని తమ ఐటీ హబ్ సరిహద్దు వాణిజ్య పరిష్కారాలు, రూపాయి-రూబుల్ యంత్రాంగాలకు సమన్వయ కేంద్రంగా పనిచేస్తుంది. న్యూఢిల్లీ, ముంబైలోని శాఖలు వ్యూహాత్మక వాణిజ్య కారిడార్లలో మౌలిక సదుపాయాల పెట్టుబడికి గేట్ వేలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. కీలక వాణిజ్య డెస్కుల ట్రెజరీ కార్యకలాపాలు, కార్పొరేట్ రుణాల మంజూరు, ఎంటర్‌ప్రైజ్ క్లయింట్ల కోసం ఏఐ-ఆధారిత డేటా విశ్లేషణలను నిర్వహిస్తున్నామని అన్నారు. స్బేర్ బ్యాంక్ గ్లోబల్ బ్యాంకింగ్ నెట్ వర్క్ ద్వారా మాసివ్ లిక్విడిటీ, అడ్వాన్స్ డిజిటల్ సెక్యూరిటీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ కన్సల్టెన్సీ సేవలను అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

**స్బేర్‌బ్యాంక్ గురించి...** స్బేర్ బ్యాంక్ రిటైల్ బ్యాంకింగ్, క్లౌడ్ సేవలు, ఏఐ (ga×) రంగాలకు విస్తరించిన, ప్రభుత్వ నియంత్రణలోని ఒక ప్రధాన బ్యాంకు. మాస్కో కేంద్ర కార్యాలయంగా పనిచేస్తున్న ఈ బ్యాంకు 110 మిలియన్లకు పైగా రిటైల్, 3.5 మిలియన్ల కార్పొరేట్ ఖాతాదారులను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 2.87లక్షలమంది ఉద్యోగులు కలిగిన ఈ బ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరంలో 15.6 ట్రిలియన్ రూబుల్స్ (రూ.2.07లక్షల కోట్లు) ఆదాయాన్ని ఆర్జించింది. 12వేల శాఖలు కలిగిన స్బేర్ బ్యాంక్ ప్రతిరోజూ 8కోట్లకు పైగా డిజిటల్ వినియోగదారులకు సేవలు అందిస్తోంది.

# గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణాజిల్లా పంచాయతీ అధికారి ఎం. ధనలక్ష్మి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
కృష్ణా జిల్లా నూతన జిల్లా పంచాయతీ అధికారి (DPO)గా బాధ్యతలు చేపట్టిన ఎం. ధనలక్ష్మి బుధవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా నూతన డీపీఓ ధనలక్ష్మి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు దేవుని చిత్రపటాన్ని (ఫోటో ఫ్రేమ్) బహుకరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి: ఎమ్మెల్యే యార్లగడ్డ అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసమన్వయంతో ముందుకు: జిల్లాలో గ్రామీణాభివృద్ధి,





పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు.సమస్యల పరిష్కారం: గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు వంటి కనీస సదుపాయాల కల్పనలో పంచాయతీ రాజ్ శాఖ కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రభుత్వ ఆశయాల సాధన: క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే ఆకాంక్షకు నూతన డీపీఓ ధనలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ... జిల్లాలోని పంచాయతీల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.




# పుట్టుకతో వచ్చే క్లబ్ ఫుట్ సమస్యకు ఉచిత వైద్యం

## మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రపంచ క్లబ్ ఫుట్ దినోత్సవం

## సకాలంలో గుర్తిస్తే శస్త్రచికిత్స లేకుండానే నయం

## ఆర్థోపెడిక్ హెచ్ఓడీ డాక్టర్ పి. కిరణ్ కుమార్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
పిల్లల్లో పుట్టుకతో వచ్చే 'క్లబ్ ఫుట్' (వంకర పాదాల) సమస్యకు మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ పి. కిరణ్ కుమార్ కోరారు. ప్రపంచ క్లబ్ ఫుట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో క్లబ్ ఫుట్ బాధితులు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యుల ముఖ్య సూచనలుతల్లిదండ్రుల అలసత్వం వద్దు పుట్టిన వెంటనే శిశువుల పాదాల ఆకృతిలో ఏవైనా అసాధారణతలు గుర్తిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

పిండికట్టుతోనే నయం క్లబ్ ఫుట్ లోపాన్ని పుట్టిన వెంటనే గుర్తిస్తే, ఎక్కువ శాతం కేసులను శస్త్రచికిత్స (ఆపరేషన్) అవసరం లేకుండా కేవలం పిండికట్టు ద్వారానే పూర్తిగా నయం చేయవచ్చు.ఆపరేషన్ సేవలు కూడా సిద్ధం: గతంలో కేవలం పిండికట్టు వైద్యానికే పరిమితమైన ఈ చికిత్స, ఇప్పుడు అవసరమైన వారికి శస్త్రచికిత్స చేసేందుకు కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్ని వసతులు సిద్ధంగా ఉన్నాయి.ఘనంగా అవగాహన కార్యక్రమం.

ఈ సందర్భంగా డాక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ, జన్యుపరమైన లోపాల వల్ల వచ్చే ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెరగాలన్నారు. సకాలంలో సరైన చికిత్స అందిస్తే చిన్నారులు భవిష్యత్తులో సాధారణ వ్యక్తుల్లాగే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లీలా ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ భానుమూర్తి, డాక్టర్ భరత్ సింగ్ నాయక్, ఆర్థోపెడిక్ విభాగ వైద్యులు డాక్టర్ హరీష్, డాక్టర్ మనోహర్, డాక్టర్ రాజన్, క్యూర్ ఇండియా (Cure India) సంస్థ పి.పి.సి ప్రతినిధులు రజిని, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పరిశుభ్రమైన వీధులే ప్రగతికి నాంది


## – ఆపరేషన్ క్లీన్ స్వీప్'తో కదలివచ్చిన 45వ డివిజన్

## – డ్రైనేజీ పూడికతీత, రోడ్ల క్లీనింగ్‌లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ బుధవారం ఒక సరికొత్త చైతన్యానికి వేదికైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా డివిజన్ పరిధిలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా డ్రైనేజీలలోని పూడికను తీసి, రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ పి.వి. ఫణి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, స్వచ్ఛ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నా ఇల్లు ఎంత ముఖ్యమో... నా వీధీ అంతే ముఖ్యం!ఈ సందర్భంగా మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు."మన ఇంట్లో చెత్త ఉంటే వెంటనే శుభ్రం చేసుకుంటాం. కానీ అదే చెత్తను రోడ్డు మీద వేస్తే అది తిరిగి మనకే రోగాల రూపంలో ముప్పుగా మారుతుంది. నా ఇల్లు మాత్రమే కాదు... నా వార్డు, నా పరిసరాలు కూడా నా ఇల్లే అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలి" అని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని కొనియాడారు. బందరు నగరాన్ని పచ్చదనం, పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలంటే ప్రజల సహకారం ముఖ్యం అన్నారు.ఆరోగ్య సూత్రాలు.. ఇవి పాటిద్దాంచెత్తను రోడ్లపై వేయవద్దు: ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకే చెత్తను అందజేయాలి. ప్లాస్టిక్‌కు గుడ్ బై: ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంతగా తగ్గించాలి.నీరు నిల్వ ఉండనివ్వద్దు: దోమలు చేరకుండా, వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పొడిగా ఉంచుకోవాలి.వ్యాధులను తరిమేద్దాం: పరిశుభ్రమైన వాతావరణంతోనే ఆరోగ్యం సాధ్యం.తరలివచ్చిన సిబ్బంది, నేతలుఈ విజయవంతమైన పారిశుద్ధ్య డ్రైవ్‌లో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్‌తో పాటు డివిజన్ స్వచ్ఛ సైనికులు, స్థానిక నాయకులు హరి, ఆళ్ల దుర్గా మల్లేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.



# జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జాతీయ స్థాయి నాయకుడు : ఎంపీ బాలశౌరి



## దేశం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడే మనస్తత్వం ఆయనది

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ఆనాడే మద్దతు నిచ్చిన వ్యక్తి

## కాంగ్రెస్ కింది స్థాయి నాయకులు అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ దేశం పట్ల అపారమైన ప్రేమ, జాతీయ భావాలు ఉన్న గొప్ప నాయకుడని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి కొనియాడారు. దేశం కోసం ఏం చేయడానికైనా సిద్ధపడే మనస్తత్వం ఉన్న మనిషి పవన్ కళ్యాణ్ అని ఆయన స్పష్టం చేశారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై స్పందించారు. నాడు సమైక్యాంధ్ర ఉద్యమానికి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటించిన ఎం ఐ ఎం వంటి పార్టీల జోలికి పోకుండా, కాంగ్రెస్‌లోని కొందరు తక్కువ స్థాయి నాయకులు పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు.రాజకీయ ప్రయోజనాల కోసం కాదు... ప్రజల ఆకాంక్షల కోసమేతెలంగాణ రాష్ట్ర సాధన పట్ల పవన్ కళ్యాణ్ కి ఉన్న నిబద్ధత ఈరోజుల్లో మొదలైంది కాదని ఎంపీ బాలశౌరి గుర్తుచేశారు.2009లోనే ప్రజారాజ్యం పార్టీ యువజన విభాగమైన యువరాజ్యం అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే... ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి నాయకులు, ప్రజా గాయకుడు గద్దర్ తో కలిసి పవన్ కళ్యాణ్ తెలంగాణ సామాజిక న్యాయసభల్లో పాల్గొన్నారు.సామాజిక న్యాయం, ఆత్మగౌరవం, అన్ని వర్గాలకు సమాన అవకాశాల పునాదులపై నిర్మితమయ్యే సామాజిక తెలంగాణ కోసం ఆయన పిలుపునిచ్చారని తెలిపారు.

తెలంగాణకు పవన్ కళ్యాణ్ ఇచ్చిన మద్దతు ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాల కోసం కాదని, అక్కడి ప్రజల ప్రజాస్వామ్య ఆకాంక్షలకు గుర్తింపు, గౌరవం లభించాలనే దృఢ విశ్వాసంతో నేనని స్పష్టం చేశారు. ఎన్డీఏ విజయానికి కృషి చేసిన జాతీయ నాయకుడుపవన్ కళ్యాణ్ జాతీయ భావాలను ప్రస్తావిస్తూ... ప్రధానమంత్రి పిలుపు మేరకు ఉత్తరాది రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని, ఎన్డీఏ కూటమి అభ్యర్థుల భారీ విజయానికి పవన్ కళ్యాణ్ తోడ్పడ్డారని బాలశౌరి గుర్తుచేశారు.ప్రాంతీయ వాదాన్ని విడనాడాలి..ఉమ్మడి రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటిపోయినా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకుండా, అక్కడి జనాలకు ఎటువంటి మేలు చేయకుండా ఇన్నాళ్లూ మోసం చేస్తూనే గడిపారని విమర్శించారు. ఇప్పటికైనా ఉగ్రవాదం కంటే ప్రమాదకరమైన ప్రాంతీయ వాదాన్ని విడనాడాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆ రోజుల్లో పవన్ కళ్యాణ్ ఇచ్చిన మద్దతు రాజకీయాలకు అతీతమైనదని, ఆయన అచంచల నిబద్ధతను అందరూ అర్థం చేసుకోవాలని కోరారు.తెలంగాణాలోని కింది స్థాయి నాయకులు ఇకనైనా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిపై అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలని, ఆయనలోని నిజమైన జాతీయవాదాన్ని గుర్తించాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి తీవ్రంగా హెచ్చరించారు.

# కోనలో నాటు కలకలం.. భార్యాభర్తల తగాదాలో తెరపైకి తుపాకీ




## బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌కు చేరిన కాపురం పంచాయితీ

## అల్లుడి మేనమామ తుపాకీ హల్‌చల్.. భయంతో వణికిన గ్రామస్తులు

## నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన స్థానికులు

మచిలీపట్నం క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి
ఆ దంపతుల మధ్య రేగిన చిన్నపాటి వివాదం.. ఊహించని మలుపు తిరిగింది. మాట మాట పెరిగి కాస్తా.. పరస్పర దాడుల వరకు వెళ్లింది. అంతటితో ఆగితే అది కేవలం కుటుంబ కలహమే అయ్యేది.. కానీ, అక్కడికి ఎంట్రీ ఇచ్చిన ఓ మేనమామ ఏకంగా నాటు తుపాకీతో ప్రత్యక్షమవడంతో కోన గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సినిమా సీన్‌ను తలపించేలా జరిగిన ఈ తుపాకీ బెదిరింపుల పర్వం బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌కు చేరింది.

అసలేం జరిగిందంటే..?మచిలీపట్నం సౌత్ మండల పరిధిలోని కోన గ్రామానికి చెందిన గంజాల నాగేశ్వరరావుకు, జయశ్రీ అనే యువతికి మూడేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక పాప కూడా ఉంది. అయితే, మంగళవారం ఉదయం భార్యాభర్తల మధ్య స్వల్ప వివాదం తలెత్తింది.

విషయం తెలుసుకున్న ఇరువైపుల పెద్దలు జోక్యం చేసుకుని సర్దిచెప్పడంతో గొడవ కాస్త సర్దుమణిగింది.సాయంత్రానికి మారిన సీన్.. దాడుల పర్వంపెద్దలు సర్దిచెప్పినా సరే, దంపతుల మధ్య మంట చల్లారలేదు. మంగళవారం సాయంత్రానికి ఇద్దరి మధ్య మరోసారి తీవ్రస్థాయిలో వివాదం రాజుకుంది. ఈ క్రమంలో ఇరు కుటుంబాల సభ్యులు అక్కడకు చేరుకుని ఒకరిపై ఒకరు పరస్పర దాడులకు దిగారు.మేనమామ 'గన్' ఎంట్రీ.. గ్రామస్తుల అప్రమత్తత!గొడవ పతాక స్థాయికి చేరిన తరుణంలో.. నాగేశ్వరరావు మేనమామ అయిన పేరే రామాంజనేయులు ఒక్కసారిగా సీన్‌లోకి వచ్చాడు. జయశ్రీ తరపు బంధువులను భయభ్రాంతులకు గురిచేసేలా తన వద్ద ఉన్న నాటు తుపాకీని బయటకు తీసి, గురిపెడుతూ గ్రామ వీధిలో హల్‌చల్ చేశాడు. గాల్లో తుపాకీ చూసిన స్థానికులు, జయశ్రీ బంధువులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.అయితే, రామాంజనేయులు మరింత ప్రమాదకరంగా మారకముందే గ్రామస్తులు తెగువ చూపించారు.

అతడిని చుట్టుముట్టి, అడ్డుకుని, చాకచక్యంగా నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. వెంటనే బందరు తాలూకా పోలీసులకు సమాచారం అందించారు.కేసు నమోదు.. దర్యాప్తులో పోలీసులుసమాచారం అందుకున్న వెంటనే బందరు తాలూకా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బాధితుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అసలు ఆ నాటు తుపాకీ ఎక్కడి నుంచి వచ్చింది? దానికి లైసెన్స్ ఉందా లేదా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. భార్యాభర్తల గొడవ కాస్తా నాటు తుపాకీ కేసుగా మారడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

# జలధార – జలహారతి విజయగాథ

## ఎర్ర చెరువు పునరుద్దరణతో పెదఅవుటపల్లి గ్రామానికి జలసిరులు





ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా
ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యం కలిస్తే గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో చూపిస్తూ కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పెదఅవుటపల్లి గ్రామ పరిధిలోని ఎర్ర చెరువు నేడు ఒక అద్భుత విజయగాథగా, ఉమ్మడి జిల్లాకే ఆదర్శంగా నిలిచింది.గతావస్థ జీవనాధారం కాస్తా... జీర్ణమైఒకప్పుడు పెదఅవుటపల్లి గ్రామ ప్రజలకు, రైతులకు ఎర్ర చెరువు ఒక జీవనాధారం. భూగర్భ జలాల పెంపు, పశువుల దాహార్తి తీర్చడం, సాగునీటి అవసరాలకు ఈ చెరువు ప్రధాన వనరుగా ఉపయోగపడేది. అయితే కాలక్రమేణా చెరువులో పూడిక పేరుకుపోవడం, పిచ్చిమొక్కలు పెరగడం, సరైన నిర్వహణ లేకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయింది.

ఫలితంగా వర్షపు నీరు వృథాగా పోవడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయి, రైతులు తీవ్ర సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారు.మార్పునకు నాంది జలధార – జలహారతిఈ దుస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జలధార – జలహారతి కార్యక్రమం కింద ఎర్ర చెరువు పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA) అనుసంధానంతో, స్థానిక గ్రామస్థుల క్రియాశీల భాగస్వామ్యంతో ఈ చెరువు రూపురేఖలను మార్చేశారు.విజయ తీరాలు పునరుద్ధరణలో చేపట్టిన ముఖ్య పనులుపూడికతీత – సామర్థ్యం పెంపు చెరువులో దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు.కట్టల బలోపేతం పూడికతీత ద్వారా వచ్చిన సారవంతమైన మట్టిని వృథా చేయకుండా, దాంతో చెరువు కట్టలను గట్టిగా బలోపేతం చేశారు.కాలువల పునరుద్ధరణ: ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో కాలువలను శుభ్రపరచి వర్షపు నీరు సజావుగా చెరువులోకి చేరేలా చేశారు. అదనపు నీరు సురక్షితంగా బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టారు.లభించిన ఫలితాలు: పెరిగిన జలకళ.. మారిన గ్రామీణ ముఖచిత్రంఈ పనుల ఫలితంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం అనూహ్యంగా పెరిగింది. రైతులకు సాగునీటి అందుబాటు మెరుగై వ్యవసాయ కార్యకలాపాలకు గట్టి ఊతం లభించింది. పశువులకు నీటి కొరత తీరడంతో గ్రామీణ జీవన విధానంలో స్పష్టమైన మార్పు వచ్చింది. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా స్థానిక కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించి, వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచింది.ఎర్ర చెరువు పునరుద్ధరణ - సాధించిన చతుర్ముఖ లక్ష్యాలు1. నీటి సంరక్షణ: వృథా పోయే వర్షపు నీటిని ఒడిసిపట్టడం.2. పర్యావరణ పరిరక్షణ: పచ్చదనం, జీవవైవిధ్యానికి ఊతం.3. గ్రామీణాభివృద్ధి: స్థానిక కూలీలకు ఉపాధి కల్పన.4. రైతు సంక్షేమం: సాగునీటి భద్రతతో పెరిగిన పంట దిగుబడులు.5. కృష్ణా స్ఫూర్తి – జలధార జలహారతి పెదఅవుటపల్లి గ్రామంలోని ఎర్ర చెరువు పునరుద్ధరణ జలధార – జలహారతి కార్యక్రమం యొక్క అసలు లక్ష్యాన్ని వంద శాతం ప్రతిబింబిస్తోంది. వ్యవసాయానికి గట్టి భరోసా లభించడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం కానుంది. ఈ విజయం జిల్లాలోని మిగిలిన గ్రామాలకు సైతం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు

## ముఖ్యమంత్రి సహాయనిధితో నిరుపేదలకు ఆరోగ్య భరోసా




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

నిరుపేదలు, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆరోగ్య భరోసాగా నిలుస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం నూజివీడు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 101 మంది లబ్ధిదారులకు రూ.61.72 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నూజివీడు నియోజకవర్గంలో గత రెండేళ్లలో రూ.14.50 కోట్ల సహాయనిధి అందించామని చెప్పారు. ఆగిరిపల్లి మండలంలోని 24 మంది లబ్ధిదారులకు రూ.13.64 లక్షల చెక్కులు అందజేసినట్లు తెలిపారు. పేదలు వైద్య ఖర్చుల భారాన్ని అధిగమించి గౌరవప్రదంగా జీవించేందుకు ప్రభుత్వం సహాయనిధి ద్వారా విస్తృతంగా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వంట ఏజెన్సీల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి వివిస్వి బ్రహ్మాచారి.

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

ఉపాధి హామీ కూలీలకు పేస్ రద్దు చేయాలి, పని ప్రదేశంలో కూలీలకు సౌకర్యాలు కల్పించాలి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి, ప్రజాభూమి ప్రతినిధి. చాట్రాయి. ఏలూరు జిల్లాలోని చాట్రాయి మండలంలో చనుబండ గ్రామపంచాయతీ శివారు గ్రామమైన సూరంపాలెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో పనులను మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి మేడేపల్లి. హోలీ మేరీ బుధవారం పరిశీలించారు. అనంతరం కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు పేస్ యాప్ రద్దు చేయాలని, రెండు పూటలా పని విధానాన్ని రద్దు చేయాలని, గత నాలుగు వారాలుగా పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని గతంలో కొనసాగించిన విధంగానే కొనసాగించాలని, నూతన విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం యొక్క నిధులు కేంద్ర ప్రభుత్వమే భరించాలని , కూలీలు పనిచేసే ప్రదేశంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన టెంట్లు ఏర్పాటు చేయాలని, ప్రధమ చికిత్స కిట్లు అందించాలని, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## హాస్పిటల్ అభివృద్ధికి చేయూతగా ప్రింటర్ విరాళం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పేషెంట్లకు మెరుగైన సేవలు అందించేందుకు, వైద్యశాలల్లో అవసరమైన సౌకర్యాల కల్పనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని డాక్టర్ టీనా తెలిపారు. బుధవారం ఆగిరిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ రవిశంకర్ (రిషిత ఫస్ట్ ఎయిడ్ సెంటర్) ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కానన్ ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ టీనా మాట్లాడుతూ రోగుల అవసరాల దృష్ట్యా ప్రింటర్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రింటర్ ద్వారా రోగులకు అవసరమైన పత్రాలు, నివేదికలు వేగంగా అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, డాక్టర్ రవిశంకర్ చేసిన ఈ సేవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. హాస్పిటల్ అభివృద్ధికి సహకరించే దాతలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అనంతరం డాక్టర్ రవిశంకర్‌ను వైద్య సిబ్బంది అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాలలో విద్యార్థులను చేర్చే ప్రత్యేక డ్రైవ్

### పాల్గొన్న ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

జిల్లా కలెక్టర్ సిహెచ్ నాగరాణి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో గల పెద్ద పేట పాఠశాల ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చుకునేందుకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ ఎన్ ఎన్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. ఎం ఈ ఓ ఆర్ ఎన్ వి ఎస్ జి శర్మ,హెచ్ ఎం కే రాజ శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుస్తక చర్చలతో మెరిసిన వేసవి శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం చివరి దశకు చేరుకుంది. బుధవారం విద్యార్థులకు పుస్తక పఠనం, భావ వ్యక్తీకరణపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు చదివిన కథలు, బొమ్మల పుస్తకాలు, శాస్త్ర విజ్ఞాన అంశాలను తోటి విద్యార్థులతో పంచుకోవడం ఆకట్టుకుంది. ఇలాంటి చర్చలు పిల్లల్లో వేదిక భయాన్ని తొలగించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని గ్రంథాలయ సిబ్బంది తెలిపారు. జూన్ 6న శిబిరం ముగియనున్నట్లు గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## జడ్పీ చైర్ పర్సన్‌ను... మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున రావు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా పంచాయతీ అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.వి.కె. మల్లికార్జున రావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ని జిల్లా పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ కి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, హరితహారం, గ్రామాల పరిశుభ్రత, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలు గ్రామీణాభివృద్ధికి మూల స్తంభాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం,



చెత్త నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం, వీధి దీపాల నిర్వహణ, గ్రామాల్లో పచ్చదనం పెంపు, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పంచాయతీ శాఖ చురుకైన పాత్ర పోషించాలని కోరారు.నూతన బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున రావుకి శుభాకాంక్షలు తెలియజేసిన చైర్‌పర్సన్, తన పదవీకాలంలో జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు.జి.వి.కె. మల్లికార్జున రావు మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేస్తానని పేర్కొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలి

ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి

మధ్యాహ్న భోజనం రుచికరంగ శుచిగాను మెనూ ప్రకారం నిర్వహించాలని చాట్రాయి మండల ఎంఈఓ 2 వి ఎస్ వి బ్రహ్మాచారి అన్నారు. చాట్రాయి లోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం మండలంలోని 61 పాఠశాలల వంట ఏజెన్సీ లకు మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం పథకం నిర్వహిస్తుందని, కోట్లాది రూపాయలు



విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి ఖర్చు పెడుతుందని, కావున పాఠశాలల సి,సి,హెచ్ లుమధ్యాహ్న భోజన విషయంలోజాగ్రత్త వహించాలని పిల్లలందరికీ ఆరోగ్యకరమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని కచ్చితంగా మెనూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా నుంచి సిసిహెచ్లుకి ట్రైనింగు ఇచ్చుటకు జిల్లా రిసోర్స్ పర్సన్ రాణి (అగిరిపల్లి) భోజనంలో పోషక విలువలు పోకుండా తగు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో తెలియ జేశారు ఈ సంద ర్భంగా సిసిహెచ్ లు కు మధ్యాహ్న భోజనం మెనూ వంట రకాల పై పోటీలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో చాట్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ. కృష్ణయ్య ఉపాధ్యాయులు ఎష్ట్ర రఘు, ఏసుబాబు,నరసింహారావు సీఆర్పీలు పాల్గొన్నారు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### -పల్లె నిద్రలో ప్రజలకు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని, గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై శుభశేఖర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఆగిరిపల్లి మండల పరిధిలోని పిన్నమరెడ్డిపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గంజాయి, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, సైబర్ నేరాల నివారణ, డయల్-112 సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజల భద్రతపై విశ్వాసం పెంపొందించడం, పోలీసు-ప్రజల మధ్య సమన్వయం బలోపేతం చేయడమే పల్లె నిద్ర కార్యక్రమాల లక్ష్యమని ఎస్సై పేర్కొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### బొరగం శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గృహాలు దగ్ధం కాగా ఇరువురు మహిళలు సజీవ దహనం కావడం బాధాకర విషయం అని వారి కుటుంబాలను ప్రభుత్వపరంగా పార్టీ పరంగా ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు హామీ ఇచ్చారు. అగ్ని ప్రమాద విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాసులు బుధవారం సంఘటనా స్థలానికి వచ్చి బాధిత కుటుంబీకులను పరామర్శించి



ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియపరిచారు. అగ్ని ప్రమాదంలో అక్కాచెల్లెళ్లు సజీవ దహనం కావడం విచారకరమని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకునేందుకు అధికారులను అప్రమత్తం చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి వాస్తవాన్ని వెలికి తీసేందుకు పోలీసులు ఇప్పటికే ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని రకాల విచారణలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఉదయ భాస్కర్ ఆర్ ఐ భుజంగరావు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్, కొమ్మన్న వెంకటేశ్వర్లు, కరుటూరి రాధాకృష్ణ, శాఖమూరి సంజీవులు, ఎండి నకిమ్, త్రిమూర్తులు, కోటిపల్లి ముత్యాలరావు,బేతి శ్రీను, కుక్కునూరు సత్యనారాయణ, కొవ్వాసి నరసయ్య,సోయం వెంకన్నబాబు చిట్టిపోతుల ఫోసి, నల్లజాల రాజేష్ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, ఎరువుల ధరలు తగ్గించి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంట రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి - ఉపాధి పనులు, వేతనాలు పెంచాలని, అంసఘటిత కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, దళితుల స్మశాన భూముల సమస్యలు పరిష్కరించాలని, గంజాయి, డ్రగ్స్ను తక్షణమే అరికట్టి యువత జీవితాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి. బలరాం డిమాండ్ చేశారు. ఈ నెల 9న జరిగే వామపక్ష పార్టీల నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పవరుపేటలో గల సిపిఎం ఏలూరు జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశం తెల్లం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు ప్రజా సమస్యలపై తీర్మానాలు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యవక్తగా విచ్చేసిన బలరాం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచిందని, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే దేశ ప్రజలపై పెనుభారం మోపడం అన్యాయమన్నారు. ఈ పెంచిన భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఎరువుల ధరలు చాలా అన్యాయంగా ఉన్నాయని, బస్తా 150 రూపాయల నుండి 300 రూపాయల వరకు పెంచారని, దీనిని బట్టి కిలోకి 6 రూపాయల నుండి 15 రూపాయల వరకు పెంచారని అర్థమవుతోందన్నారు. ఒక ప్రక్క ఎరువుల ధరలు విపరీతంగా పెంచిన కేంద్ర ప్రభుత్వం మరో ప్రక్క రైతులు కష్టపడి పండిస్తున్న పంటలకు మాత్రం మద్దతు ధర కేవలం అరకొరగా పెంచారని దుయ్యబట్టారు. ధాన్యం కేజీకి 72 పైసలు, మొక్కజొన్న కేజీకి 10 పైసలు చొప్పున పెంచారని, ఇంతకంటే సిగ్గుచేటు మరోకటి వుండదని ఎద్దేవా చేశారు. పెంచిన ఎరువుల ధరలను తక్షణం తగ్గించాలని - అన్ని పంటలకు మద్దతు ధరలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆక్వా రైతులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉండి ఫీడ్ ధరలను తగ్గించమని కోరుతుంటే కంపెనీలు మాత్రం ఫీడ్ ధరలను విపరీతంగా పెంచివేశారని




అన్నారు. ముడిసరుకుల ధరలు తగ్గినా ఫీడ్ ధరలను మాత్రం కంపెనీలు పెంచుకుంటు పోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఆక్వా కంపెనీలపై ప్రభుత్వానికి కంట్రోల్ లేన్నట్లుగా, ప్రభుత్వం లొంగి పోయినట్లు కనిపిస్తోందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని, నాణ్యమైన సీడ్, ఫీడ్ అందించడంతోపాటు ఫీడ్ ధరలను తగ్గించాలని, ఆక్వా రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కౌలురైతుల సమస్యలను పరిష్కరించాలని, ఈ సీజన్ లోనైనా వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలని, పనులు పెంచాలని, వేతనాలు పెంచాలన్నారు. అసంఘటిత కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఇప్పటికీ చాలా గ్రామాల్లో దళితుల స్మశాన సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలన్నారు. వీటితోపాటు వివిధ ప్రజా సమస్యలపై వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన జరిగే ఆందోళన కార్యక్రమాల్లో, రాస్తారోకోల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు మాట్లాడుతూ మున్సిపల్ సేవలను ప్రైవేటీకరించే జి. వోలను రద్దు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో భూ సమస్యలను పరిష్కరించాలని, డి.ఎస్.సి. స్పోర్ట్స్ కోటా నియమాకంలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని, 42వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి అమలు చేయాలన్నారు. ఉపాధి హామీలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ను అమలు చేయాలని, శాశ్వత వికాలాంగులుగా మారిన వారికి లక్ష రూపాయలు, చనిపోయిన కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశాల్లో మంచినీరు, ఓ. ఆర్.ఎస్., టెంట్, మెడికల్ కిట్స్ వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎన్.వి.డి. ప్రసాద్, జి.రాజు, కె.శ్రీనివాస్, పి. రామకృష్ణ, గుడిపాటి నరసింహారావు, పి. మంగరాజు, నారపల్లి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## జియో - రిఫరెన్స్ సంబంధించిన నివేదికలు సమర్పించాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.




జిల్లాలో అటవీ వంటి ప్రాంతాల గుర్తింపు, డిజిటైజ్, జియో-రిఫరెన్స్ పనులు వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం అటవీ భూములు, అటవీ-వంటి ప్రాంతాలను గుర్తించి, డిజిటైజ్ చేసి, జియో-రిఫరెన్స్ పనుల ప్రగతిపై జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా అటవీశాఖాధికారి సందీప్ రెడ్డి తో కలిసి కలెక్టర్ అధికా రులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులలో అడవులుగా నమోదు చేయబడిన భూములు, గెజిట్ నోటిఫికేషన్లు, బ్లాక్ మ్యాప్‌లు, లేయర్‌లను ఉపయోగించి అటవీ బ్లాక్‌ల డిజిటైజేషన్ మరియు జియో-రిఫరెన్సింగ్‌తో పాటు, క్షేత్రస్థాయి ధృవీకరణ చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలో జిల్లాలో నోటిఫైడ్ అడవులు అన్-నోటిఫైడ్ అడవులు, ఆక్రమణలు, ప్రాంతాలు, క్షీణించిన మరియు చెట్లు లేని భూములు, మరియు ప్రభుత్వ అలాగే ప్రైవేట్ తోటల పెంపకంపై డేటా సేకరణ చేయాలన్నారు. అటవీ భూము లను గుర్తించి డిజిటైజ్ చేసే సమయంలో ఆర్.ఎస్. ఆర్., ఆడంగల్ , మ్యుటేషన్, క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితి లను పరిశీలించి, జియో-రిఫరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, సర్వే అధికారి అన్సారీ, అటవీ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ధర్మారావు ఫౌండేషన్ సాయం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ 28 వ వార్డు బి.ఆర్.బి స్కూల్ వెనుక పార్కు వీధిలో ఉంటున్న అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ధర్మారావు ఫౌండేషన్ సాయం అందించింది . ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నాయుడు సుబ్బాయమ్మ, నాయకు ల శ్రీనుల ఇల్లు దగ్ధమై నిరాశ్రయులయ్యారు వీరికి మంత్రి నిమ్మల రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ నుంచి బియ్యం బస్తాలు, దుస్తులు, కిరాణా సరుకులు, వంట సామాగ్రి ఫౌండేషన్ సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి బాబు, పొట్నూరు అప్పన్న, పొట్నూ రు శ్రీనివాస్, ఎర్ర బాబి, ద్వారపూడి సునీల్, కేల్లా లక్ష్మీనారాయణ, ధనాని సూర్య ప్రకాష్, రావూరి వెంకట అప్పారావు మేడిశెట్టి కేశవరావు, పీతల శ్రీను, కొలకలూరి శ్రీనివాస్, కడలి త్రిమూర్తులు తదితరులు. నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి అడ్డుకుంటుంది



**రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షత -- అభివృద్ధి, సంక్షేమం, సాంకేతికతకు ప్రాధాన్యం ప్రతి ఒక్కరికీ తెలియాలి**

ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలుపై రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ లో అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా ముందుకు పరుగులు పెడుతోందని అన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని స్పష్టం చేశారు. ఆంధ్రులు జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది జరిగే పుష్కరాలు నాటికి ముందే పూర్తిచేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి పార్టీ అడ్డుకుంటుందని వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతోందని, వైసిపి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్రపంచదేశాలలోని పారిశ్రామిక వేత్తలు తమ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుకూలమని భావించి ముందుకు వస్తున్నారని అన్నారు. ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని తెలిపారు. 20 నుండి 24 లక్షలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ముందుకు సాగుతున్నామని, ఇప్పటికే 9.50 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించామని అన్నారు. రెండు ఏళ్లలో నూజివీడు నియోజకవర్గంలో రూ 386 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి రూ 14.50 కోట్లు వైద్యసాయం క్రింద నిరుపేదలకు అందజేశామని తెలిపారు. స్త్రీశక్తి పథకం కింద నియోజకవర్గంలో ఆగస్టు 15వ తేదీ నుండి ఈ రోజు వరకు 39 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఇందుకు రూ 12.52 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. రాష్ట్ర విద్యుత్తు రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టామని రెండు ఏళ్లలో ఒక యూనిట్ 19 పైసలు తగ్గించామని, మూడు ఏళ్లు పూర్తి అయ్యేనాటికి ఒక రూపాయి నుండి రూపాయి ఇరవైఐదు పైసలు వరకు తగ్గించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ అడ్డంకులు వచ్చినా రాష్ట్ర ప్రగతిని ఆపలేరని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి వారం 3 నుండి 4 శాఖలు అధికారులతో రివ్యూ చేస్తున్నారని, తర్వాత లబ్ధిదారులతో ఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడి పథకాలు అందాయా, స్వర్ణగ్రామ సచివాలయం ఉద్యోగులు ఇంటికి వచ్చారా, అధికారులు సాయం అందించారా, ఎవ్వరైనా డబ్బులు అడుగుతున్నారా అని తెలుసుకుంటున్నారని అన్నారు. లోటుపాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఇసుక ప్రతి సామాన్యునికి సులువుగా, చౌకగా అందాలని ముఖ్యమంత్రి ఎన్నో చర్యలు తీసుకున్నారని అన్నారు. ప్రతి వాహనంకు జీపీఎస్ సిస్టం ఉండాలని, ఇతర రాష్ట్రాలకు వెళ్ళే సరిహద్దు చెక్ పోస్టులు వద్ద సీసీ కెమెరాలు, నిఘా బృందాలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత్రికేయులు సమావేశంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## హరికోటి సంగీతరావు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కొలుసు



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు మండలం బోరవంచ గ్రామానికి తెలుగుదేశం నాయకులు సంగీతరావు తండ్రి ఇటీవల స్వర్గస్తులైన సంగతి తెలుసుకొని, రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తన స్వగ్రామానికి వెళ్లి తమ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రివర్యులు. కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. కోటేశ్వరరావు మరణం తీరని లోటని మంత్రి తెలిపారు. కుటుంబానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. పార్టీ అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రివర్యులు అన్నారు. కోటేశ్వరరావు పార్టీకి ఎనలేని సేవ చేసారని గుర్తుచేశారు. మంత్రివర్యుల వెంట కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలి బాబు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

ముసునూరు మండలం చింతలవల్లి గ్రామానికి చెందిన జి, ఏలిబాబు అనే యువకుడు నిన్న మధ్యాహ్నం పొలములో గొర్రె మందను కాస్తుండగా హఠాత్తుగా వచ్చిన పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మరణించిన సంగతి తెలుసుకొని, రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తన స్వగ్రామానికి వెళ్లి తమ తల్లిదండ్రులను కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రివర్యులు. కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రివర్యులు భరోసా ఇచ్చారు. యువకుడు ఏలి బాబు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. మంచి వయసులో మరణించడం చాలా బాధాకర విషయం అని మంత్రివర్యులు తెలిపారు. కుటుంబానికి కావలసిన ఓదార్పు, ప్రభుత్వం నుండి వచ్చే వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలను తక్షణమే అందేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన మంత్రి. ప్రభుత్వం అందించే సహాయం తక్షణమే అందించాలని అధికారులకు ఆదేశించారు. మంత్రివర్యులు వెంట కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలి

**అవకతవకలకు తావులేకుండా కార్డుదారులకు మెరుగైన సేవలు అందించాలి -- జిల్లా పౌర సరఫరాల అధికారి బాబు విలియమ్స్**

ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహిస్తూ రేషన్ పంపిణీని సక్రమంగా చేపట్టాలని, సమయపాలన పాటించి కార్డుదారులకు అందుబాటులో ఉండాలని ఏలూరు జిల్లా పౌర సరఫరాల అధికారి బాబు విలియమ్స్ ఆదేశించారు. బుధవారం నూజివీడు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నూజివీడు డివిజన్ పరిధిలోని రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకత పాటించాలని సూచించారు. క్యూఆర్ కోడ్ ద్వారా కార్డుదారుల అభిప్రాయాలను సేకరించి, వారి సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, రేషన్ నాణ్యతపై సానుకూల నివేదికలు వచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఈ-కేవైసీలను వెంటనే పూర్తి చేయాలని, ఐవీఆర్ఎస్ కాల్స్‌లో కూడా సానుకూల స్పందన వచ్చే విధంగా రేషన్ దుకాణాలను నిర్వహించాలని సూచించారు. నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ వచ్చిన డీలర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రతాప్ రెడ్డి, నూజివీడు మండల తహసీల్దార్ పవన్ కుమార్, ఏఎస్‌డీటీ గుండుబోయిన వెంకటేశ్వర రావు, ముసునూరు సీఎస్‌డీటీ కందుల బాజీ సత్యనారాయణతో పాటు ఆగిరిపల్లి, ముసునూరు మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# ర్యాలీలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' నిర్వహించిన పోలీసులు

**గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజల సహకారం అవసరం: డీఎస్పీ సుంకర మురళీమోహన్**



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాలు, గంజాయి, అక్రమ మద్యం రవాణా నియంత్రణతో పాటు నేరాల అదుపే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ చేపట్టిన 'ఆపరేషన్ వజ్రప్రహార్' కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆదేశాల మేరకు కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీమోహన్ ఆధ్వర్యంలో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము, పోలీసు సిబ్బంది తెల్లవారుజామున గ్రామంలోని పలు అనుమానిత ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుని, లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేని వాహనదారులపై చలానాలు విధించారు. అలాగే అనుమానిత వ్యక్తులపై నిఘా ఉంచి గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. అనంతరం గ్రామ యువతకు అవగాహన కల్పించిన డీఎస్పీ సుంకర మురళీమోహన్ మాట్లాడుతూ, "గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్" సాధనే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో ఒకేసారి 'ఆపరేషన్ వజ్రప్రహార్' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తున్నా లేదా విక్రయిస్తున్నా వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడంతో పాటు మహిళలు, బాలికల భద్రతకు ముప్పుగా మారే అవకాశముందని హెచ్చరించారు. అలాంటి వ్యక్తులను గుర్తించి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. దొంగ వాహనాల కొనుగోలు, విక్రయాలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామాల భద్రత, శాంతి, ప్రజల సంక్షేమం అందరి సహకారంతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఎస్సై చంటిబాబు, కొత్తపేట అదనపు ఎస్సై వెంకటేశ్వరరావు, అలాగే కొత్తపేట, ఆలమూరు, ఆత్రేయపురం, రావులపాలెం పోలీస్ స్టేషన్లకు చెందిన ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ప్రమాదకర స్థితిలో బోడిపాలెం వంతెన

**భారీ వాహనాల రాకపోకలతో కూలిపోయే ముప్పు – వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

మండల కేంద్రమైన కొత్తపేట శివారులోని బోడిపాలెం వద్ద ముక్తేశ్వరం ప్రధాన పంట కాలువపై బ్రిటిష్ కాలంలో నిర్మించిన పురాతన వంతెన ప్రస్తుతం ప్రమాదకర స్థితికి చేరుకుంది. దాదాపు 100 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ వంతెనపై నిబంధనలకు విరుద్ధంగా భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగిస్తుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులు, భవనాల శాఖ అధికారులు గతంలోనే ఈ వంతెనపై 16 టన్నులకు మించిన బరువున్న వాహనాల రాకపోకలను నిషేధించినప్పటికీ, ఆ ఆదేశాలను పట్టించుకోకుండా ప్రతిరోజూ భారీ లోడ్లతో కూడిన వాహనాలు వంతెన మీదుగా ప్రయాణిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కేదార్లంక ప్రాంతంలో మట్టి తవ్వకాలు ప్రారంభమైన తర్వాత 35 టన్నులకు పైగా బరువున్న వాహనాలు తరచూ ఈ మార్గాన్ని వినియోగిస్తున్నాయని చెబుతున్నారు. వంతెన ఇప్పటికే శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు, దాని వెడల్పు తక్కువగా ఉండటం, ఇరువైపులా రక్షణ గోడలు బలహీనంగా ఉండటం వల్ల ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వంతెన కూలిపోతే కొత్తపేట, కేదార్లంక, వీధివారిలంక గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో విస్తారంగా వ్యవసాయ భూములు ఉండటంతో పాటు కూరగాయలు, ఆకుకూరల సాగు జరుగుతోంది. ఇటుక బట్టీలు కూడా అధిక సంఖ్యలో ఉన్నాయి. అలాగే ధనమ్మ మర్రి విహార ప్రాంతానికి ప్రతిరోజూ భక్తులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు.



వంతెన దెబ్బతింటే ఈ ప్రాంతాల రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా, కొత్తపేట గ్రామ ప్రజలు వంతెన సమీపంలోని తోగారపుపాయి ప్రాంతంలో దహన సంస్కారాలు నిర్వహిస్తుంటారు. వంతెన వినియోగానికి అనర్హమైతే ఆ కార్యక్రమాల నిర్వహణ కూడా కష్టసాధ్యమవుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానిక బీజేపీ నాయకుడు పాలూరి సత్యనందం మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ పురాతన వంతెనపై అధికారులు తక్షణమే దృష్టి సారించి, భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయాలని, అలాగే కొత్త వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

# మృతుని కుటుంబానికి డాక్టర్ సుందర్ ప్రసాద్ ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.

మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీ ప్రత్తిపాక గ్రామస్తుడు పెద్ద కన్నరావు గత నెల పాముకాటుకి గురై మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ సుందర్ ప్రసాద్ మృతుని కుటుంబనికి 5000 రూపాయలు ఆర్థిక సాయం ను ఆయనకు తెలిసిన వారి ద్వారా బాధిత కుటుంబానికి అందించారు. గతంలో రేఖపల్లి ప్రభుత్వ వైద్య శాలలో పని చేసిన నప్పటి నుండి డాక్టర్ సుందర ప్రసాద్ ఈ ప్రాంత ప్రజలకు వైద్యావలు అందించటమే కాకుండా ఎంతో మంది అభాగ్యులకు ఆర్థిక సేవలు అందించి ఆదుకున్నారాయన. ఆయన చేసిన సహాయంకి ప్రజల హృదయాలు ఎప్పటికీ గుర్తుండి పోయే వ్యక్తి డాక్టర్ సుందర్ ప్రసాద్, ఇలాంటి మనసు ఉన్న డాక్టర్ ని ఎప్పటికీ సాయం చేసిన కుటుంబాలు మర్చిపోమని డాక్టర్ సుందర్ ప్రసాద్ కి వారి కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ సోడి కవిత, వేటి సంధ్య, గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ పిట్ట రామారావు, కోటం జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు రూ.6.23 కోట్ల సొమ్ము తిరిగి చెల్లింపు



ప్రజాభూమి – ఏలూరు

టిడ్కో ఇళ్ల కోసం గతంలో డీడీల రూపంలో చెల్లించిన సొమ్మును లబ్ధిదారులకు తిరిగి చెల్లించే కార్యక్రమాన్ని బుధవారం ఏలూరులో నిర్వహించినట్లు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. కంద్రిక గూడెంలో జరిగిన కార్యక్రమంలో 1,496 మంది లబ్ధిదారులకు రూ.6.23 కోట్ల విలువైన మెగా చెక్కును అందజేయగా, వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఏలూరు నియోజకవర్గంలో 4,272 టిడ్కో ఇళ్లు రద్దు కావడంతో లబ్ధిదారులు చెల్లించిన డీడీ సొమ్మును తిరిగి చెల్లించే బాధ్యతను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. భవిష్యత్తులో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఆర్టీసీ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వేసవి దాహార్తి తీర్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**పెద్ద వంతెన వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం**



ప్రజాభూమి – ఏలూరు

వేసవికాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నగర ఐ టి విభాగ అధ్యక్షులు కొమ్మోజు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు పెద్ద వంతెన వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్ (జీూ) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండుతున్న ఎండల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలకు చల్లని మజ్జిగను పంపిణీ చేసి దాహార్తిని తీర్చారు. వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని నాయకులు ఆకాంక్షించారు.

# భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారాన్ని అందించండి

**భూ సేకరణ నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష**



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూములు అందించిన రైతులకు పరిహారాన్ని వెంటనే అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాతీయ రహదారి భూసేకరణ, నిర్మాణ పనుల ప్రగతిపై అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ జాతీయ రహదారి( ఎన్ హెచ్ 365 బీబీ ) జీలుగుమిల్లి నుండి పట్టిసీమ రహదారి పనులకు సంబంధించి రైతులకి చెల్లించవలసిన నష్ట పరిహారము మొత్తము విడుదల చేయవలసిందిగా జాతీయ రహదారి సంస్థ అధికారులను ఆదేశించారు. నష్ట పరిహారము పొందిన వారి నుండి భూమిని స్వాధీనము చేసుకొని రోడ్డు కాంట్రాక్టర్ వారికి అప్పగించవలసిందిగా సంబంధిత తహశిల్దార్ ను జేసీ ఆదేశించారు రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి, నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సంబంధిత మండలాల జాతీయ రహదారి సంస్థ అధికారులు, భూసేకరణ విభాగం అధికారులు, తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# జెఈఈ (అడ్వాన్స్‌డ్)లో ర్యాలి విద్యార్థి ప్రతిభ

**1917 ర్యాంకుతో మెరిసిన చిల్లా జశ్వంత్ రాహుల్**



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

ఇటీవల విడుదలైన జెఈఈ (అడ్వాన్స్‌డ్) 2026 ఫలితాల్లో ర్యాలి గ్రామానికి చెందిన విద్యార్థి చిల్లా జశ్వంత్ రాహుల్ ఆల్ ఇండియా స్థాయిలో 1917వ ర్యాంకు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడు. చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరుస్తూ వస్తున్న రాహుల్, జెఈఈ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలో విశేష ర్యాంకు సాధించి మరోసారి తన ప్రతిభను నిరూపించాడు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర శ్రమతో ఈ విజయాన్ని అందుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాహుల్ విజయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అతడిని అభినందించారు. అలాగే అతని తల్లిదండ్రులు రామలక్ష్మి, సుధాకర్ దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. తమ కుమారుడు సాధించిన విజయంపై తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఒకదానిలో సీటు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, యువత ఆకాంక్షించారు. ర్యాలి గ్రామం నుంచి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రాహుల్ విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్యే చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం.



మండలంలోని చొప్పల్లి గ్రామంలో కొంత భాగం ఎంతో కాలంగా తాగునీటి సమస్యతో ప్రజలు బాధపడుతున్నారు, సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామస్తులు ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి సమస్యను తెలపగా స్పందించిన ఎమ్మెల్యే తక్షణమే అధికారులతో చెప్పి ఆ సమస్యను పరిష్కరించి, త్రాగునీటి అందించారు. నీటి సమస్యతో బాధపడుతున్న చొప్పల్లి గ్రామస్తులు ఆనందంతో ఎమ్మెల్యే కి, టిడిపి మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. మండల ఐటిడిపి కన్వీనర్ ఆకోజు భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఉర్మ ఆదమ్మ, సీనియర్ నాయకులు బోదె బోయిన సురేష్ రావు, బొర్రా సూరిబాబు, మీడియం వీరయ్య, ఉర్మ సీతారామయ్య, ఊర్మ బుచ్చయ్య, కారం చిరంజీవి, నీలం రాజా,జంగాల ప్రేమ్ సాగర్, కారం సత్యం, ధర్మల బాబు, కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా




గురువారం 04 జూన్ 2026

## స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి బుధవారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026)పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఆర్ఓ ఏ.మలోల, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్ఐఆర్-2026)పై త్వరలో ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలకు, బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని డిఆర్ఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై ప్రతి రోజు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించాలన్నారు. ఎస్ఐఆర్ కి సంబంధించి మ్యాపింగ్ లో అనామలిస్ ని పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు.

## 'వెన్నుపోటుకు రెండేళ్లు' గోడ పత్రికల ఆవిష్కరణ

### -నేటి నుండి ప్రభుత్వ వైఫల్యాలపై అవగాహన

### వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త దీపికా వేణు రెడ్డి విమర్శిం చారు. పార్టీ అధిష్టానం మేరకు తలపెట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమ గోడపత్రికలను బుధవారం పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారులకు వచ్చిన కూటమి ప్రభుత్వం వైకాపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందే తప్ప ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. శాంతి భద్రతలను పట్టించుకోకుండా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు రెండు సంవత్సరాల పాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని విమర్శించారు. పార్టీ అధిష్టానం మేరకు గురువారం నుండి తలపెట్టిన ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవహరించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల ఒనగూరిన ప్రయోజనాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్ కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండల, గ్రామ, వార్డు అధ్యక్షులు, నాయకులుల వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వైఎస్ఆర్సీపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

నిత్య జీవితంలో ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని యువజన జాగృతి సొసైటీ వ్యవస్థాపకులు వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం హిందూపురం లో కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ మేరా యువభారత్, యువజన జాగృతి సొసైటీలు సంయుక్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సైకిల్ తొక్కడం ద్వారా మెరుగైన ఆరోగ్యాన్ని, ఉల్లాసమైన దైనందిన జీవితాన్ని పొందువచ్చని తెలిపారు. గతంలో పేదోడి వాహనంగా ఉన్న సైకిల్ ప్రస్తుతం ధనికులకు సైతం ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగం పడుతోందని తెలిపారు. ఇందులో భాగంగా పలువురు యువకులకు సైకిల్ ర్యాలీ నిర్వహించి సర్టిఫికెట్లు, మెడల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వాలంటీర్ జ్ఞానేశ్వర్, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### -ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు ఎంఈఎఫ్ వినతి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా బుధవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఎంఈఎఫ్ (మాదిగ ఉద్యోగుల సమాఖ్య) నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా సాంఘిక సంక్షేమ శాఖ జారీ చేసిన జీవో నెం.342ను ఎస్సీ ఉద్యోగులు పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా స్వేచ్ఛ కల్పించాలని, అందుకు ఉన్న పరిపాలనా అడ్డంకులను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇటీవల నిర్వహించిన ఏఆర్ పోలీసు పదోన్నతుల్లో రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలు కాలేదని, దీంతో నష్టపోయిన ఎస్సీ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. అదే విధంగా ఎంఈఎఫ్ ఏపీ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించాలని, ప్రతి జిల్లా కేంద్రంలో జాంభవ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించి భవనాల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ సమస్యలను పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ ఏపీ రాష్ట్ర నాయకులు సాకేత్ మధుసూదన్, శివకుమార్, ఆనంద్, జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఉలవల నాగరాజు, నగేష్, నాగరాజు, రాము, గోరంట్ల మండల నాయకులు, ఉద్యోగులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం

### - : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీ పీసీబీ), ప్రాంతీయ కార్యాలయం, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాబోయే కార్యక్రమాలలో పౌరులు, విద్యార్థులు, విద్యాసంస్థలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాలలో ప్రజలు, విద్యార్థులు, పర్యావరణ పరిరక్షణ సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. నిర్వహించనున్న కార్యక్రమాలు జూన్ 4, 5,ఏపీ పీసీబీ, జిల్లా సైన్స్ సెంటర్ సమన్వయంతో శారదా నగర్‌లోని జిల్లా సైన్స్ సెంటర్‌లో పాఠశాల విద్యార్థుల కోసం వివిధ పోటీలను నిర్వహిస్తోంది. నిర్వహించబడే పోటీలు వ్యాసరచన ఉపన్యాసం (ఎలోక్యూషన్) వ్యర్థాలతో వినూత్న వస్తువుల తయారీ చిత్రలేఖనం నినాదాల రచన పర్యావరణ అంశాలపై శాస్త్రీయ ఆవిష్కరణలు జూన్ 5 ఏపీ పీసీబీ, జిల్లా అటవీ శాఖ సమన్వయంతో కలెక్టరేట్ నుండి ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్ వరకు పర్యావరణ అవగాహన ర్యాలీ, ఈ-సైక్లింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజనీర్ శశికళ, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా ప్రజల ముంగిట డిజిటల్ పోలీసింగ్...

### - జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సరికొత్త ఆవిష్కరణ



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్రజా సమస్యల పరిష్కారంలో సరికొత్త సాంకేతికతను జోడిస్తూ, పారదర్శకమైన డిజిటల్ పాలనే లక్ష్యంగా అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మరో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధితులు తమ ఫిర్యాదులను మరింత సులభంగా, త్వరితగతిన సమర్పించేలా రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వాయిస్ కంప్లైంట్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ "ప్రజావాణి" ను జిల్లా ఎస్పీ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విన్ మణిదీప్ తో కలిసి ఈ నూతన విధానాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ప్రజావాణి ప్రత్యేకతలు పనితీరు వాయిస్-టు-టెక్స్ట్ టెక్నాలజీ ఫిర్యాదుదారులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యను నోటి మాట ద్వారా నేరుగా చెబితే, ఈ వ్యవస్థ ఆ వాయిస్‌ను ఆటోమేటిక్‌గా లిఖితపూర్వక ఫిర్యాదుగా మారుస్తుంది. తక్షణ పిటిషన్ జనరేషన్ మాట్లాడిన ఫిర్యాదును కంప్యూటర్ సిస్టమ్ ఒక క్రమ పద్ధతిలో (ఫార్మేటెడ్ పిటిషన్) తయారు చేసి, తక్షణమే ప్రింట్ కాపీని బాధితులకు అందిస్తుంది. క్షణాలలో జిల్లా ఎస్పీ ముంగిట పిటీషన్ బాధితులకు ప్రింటెడ్ కాపీని అందజేయడంతో పాటు సదరు పిటీషన్ జిల్లా ఎస్పీ ముంగిటకు వెళ్లి అక్కడే పరిష్కారానికి నోచుకుంటుంది. నిరక్షరాస్యులకు వరం ఫిర్యాదులు సొంతంగా రాసుకోలేని వారికి, అర్జీలు రాయించుకోవడానికి ఇతరులపై ఆధారపడే వారికి ఈ వ్యవస్థ ఎంతో మేలు చేస్తుంది. పైగా అర్జీలు రాసిచ్చే వారి వద్దకు వెళ్లాల్సిన పని లేదు. దీనివల్ల సమయం ఆదా కావడం మరియు కొంతవరకు ఆర్థిక భారం తగ్గుతుంది. జవాబుదారీతనం పెరుగుతుంది ప్రస్తుతం జిల్లా పోలీసుకార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ వద్ద ఈ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. భవిష్యత్తులో ఈ వ్యవస్థను జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలో అమలు చేయనున్నట్లు ఎస్పీ ఈ సందర్భంగా వెల్లడించారు. యువ ప్రతిభకు ప్రోత్సాహం ఈ వినూత్న వ్యవస్థను స్టార్టప్‌కు చెందిన యువ ఆవిష్కర్తలు మరియు విద్యార్థుల బృందం అభివృద్ధి చేసింది. అత్యాధునిక ఏఐ సాంకేతికత, స్పీచ్-ప్రాసెసింగ్ టూల్స్ ఉపయోగించి ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడంలో కె. యశ్వంత్, దిలీప్ కుమార్, శశి కుమార్, ఆశిష్, ఇతర విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. స్థానిక ప్రతిభకు, స్వదేశీ సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తూ అనంతపురం ప్రాంత యువత అభివృద్ధి చేసిన ఈ ప్రాజెక్ట్, ప్రభుత్వ సేవల్లో కృత్రిమ మేధస్సు వినియోగానికి ఒక ఆదర్శంగా నిలవనుంది. ప్రజా సమస్యల పరిష్కారంలో సాంకేతికతను మరింత సమర్థవంతంగా విని యోగించేం దుకు ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ప్రతిభావంతులైన ఈ యువ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాంకేతికతను ప్రజా సేవకు అనుసంధానించడంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని, ఈ "ప్రజావాణి" ద్వారా బాధితులకు, పోలీసులకు మధ్య దూరం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిర్యాదుల నమోదులో పారదర్శకతను పెంచేందుకు మరియు సామాన్య ప్రజలకు పోలీస్ సేవలను మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను నేరుగా తమ స్వరంతో ఎస్పీ కార్యాలయానికి తెలియజేయవచ్చు. ఫిర్యాదుదారు చెప్పిన విషయాలను ఏఐ సాంకేతికత స్వయంచాలకంగా లిఖిత రూపంలోకి మార్చి, పూర్తి ఫిర్యాదు పత్రాన్ని తయారు చేసి వెంటనే ప్రింట్ కాపీని అందిస్తుందన్నారు. దీంతో ఫిర్యాదు రాయలేని వారు, అక్షరాస్యత తక్కువగా ఉన్న వారు కూడా సులభంగా తమ సమస్యలను అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రజా సేవలలో కృత్రిమ మేధస్సు వినియోగానికి నాంది పలుకుతూ, జిల్లా పోలీసు శాఖలో సాంకేతిక ఆధారిత ప్రజా సేవలకు ఈ కార్యక్రమం ఒక కొత్త మైలురాయిగా నిలవనుందన్నారు.

## సమస్యలు పరిష్కరించకపోతే విధుల బహిష్కరణ

### -నిరసన ర్యాలీలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవా రం హిందూపురంలో కార్మికులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ఇందిరా పార్క్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లిన కార్మికులు అనంతరం కమిషనర్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు గత 15 రోజులుగా శాంతియుతంగా ఆందోళనలు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు సమస్యల పరిష్కారంపై స్పందించడం లేదని విమర్శించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించడం తగదన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షం ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే నిరవధిక సమ్మెకు దిగడంతో పాటు విధులను బహిష్కరించి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఆందోళన నేపథ్యంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ కార్మిక సంఘం నాయకులతో చర్చలు జరిపారు. కార్మికులు లేవనెత్తిన సమస్యలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, నాయకులు శ్రీరాములు, ప్రదీప్, చంద్రశేఖర్, మూర్తి, రాము, చంద్ర, శంకర్ కుమార్, మహిళా నాయకులు ఈశ్వరమ్మ, కవిత, మహేశ్వరమ్మ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పెంకాక్ సిలాట్ పోటీలకు ఎల్.ఆర్.జి.విద్యార్థులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర ఎల్ఆర్జీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పెంకాక్ సిలాట్ పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల బుధవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు పోలీస్ మ్యారేజ్ హాల్‌లో నిర్వహించిన 14వ రాష్ట్రస్థాయి పెంకాక్ సిలాట్ పోటీల్లో ఎల్ఆర్జీ పాఠశాలకు చెందిన మీనా, నవ్య సింగ్, నమన్ కౌర్, ఈశ్వర్‌లు విశేష ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. వీరు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ నగరంలో సెయింట్ జనార్ధన్ స్వామి ఆశ్రమం ఇండోర్ స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రిన్సిపాల్ భారతి, కోచ్ రియాజ్ భాష, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని ప్రిన్సిపాల్ భారతి పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి సహకరించిన తల్లిదండ్రులను కూడా అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలుస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గుడ్డం కోనేరు అభివృద్ధికి శ్రీకారం -భూమిపూజ చేసి పనులు ప్రారంభం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురంలో ప్రసిద్ధి చెందిన గుడ్డం రంగనాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఉన్న గుడ్డం కోనేరు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఇటీవల హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గుడ్డం కోనేరు అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు చేయించారు. దీంతో బుధవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, బాలాజీ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా వినాయక నిమజ్జనం జరిగే కోనేరు అభివృద్ధి హిందూ సంఘాల చిరకాల స్వప్నంగా పేర్కొన్నారు. త్వరలోనే ఆ స్వప్నం నెరవేరబోతున్నట్లు తెలిపారు. కోనేరును అభివృద్ధి చేసి నిమజ్జనాన్ని మరింత వైభవోపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితి లోపు కోనేరు అభివృద్ధిని పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. కోనేరు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడం పట్ల హిందూ సంఘాలు ఎమ్మెల్యే బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిరికెర బసవన్నపల్లిలో చిన్నారి అదృశ్యం

### -చెరువులోనూ ముమ్మర గాలింపు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలంలోని కిరికెర బసవన్నపల్లిలో చిన్నారి అదృశ్యమైన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. గ్రామానికి చెందిన దుర్గా, చిరంజీవి దంపతుల నాలుగు సంవత్సరాల కుమార్తె శ్రీవల్లి బుధవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో అనుమానాస్పదంగా కనిపించకుండా పోయింది. చిన్నారి ఇంటి వద్ద లేకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో వారు వెంటనే డయల్--100కు సమాచారం అందించారు. స్పందించిన పోలీసులు గ్రామానికి చేరుకుని స్థానికుల సహాయంతో ఆ ప్రాంతమంతా జల్లెడ పట్టారు. రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ చిన్నారి ఆచూకీ లభించలేదు. గురువారం ఉదయం గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు. జిల్లా అదనపు ఎస్పీ మహేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సీఐ ఆంజనేయులుతో పాటు ఇతర సీఐలు, పోలీసు సిబ్బంది, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంయుక్తంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టారు. ముఖ్యంగా గ్రామ సమీపంలోని చెరువులు, నీటి గుంటలు, పొదలు, ఖాళీ ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చెరువులో తప్ప పరికరాల సహాయంతో గాలింపు నిర్వహించగా డ్రోన్ కెమెరాలు, ఇతర సాంకేతిక పరికరాలను ఉపయోగించి చిన్నారి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నారు. ఇప్పటివరకు చిన్నారి ఆచూకీ లభించలేదు. చిన్నారి అదృశ్యంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతుండగాగ్రామస్తులు కూడా గాలింపు చర్యల్లో పాల్గొంటూ పోలీసులకు సహకరిస్తున్నారు. చిన్నారి క్షేమంగా లభించాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## సబ్సిడీతో వేరుశెనగ విత్తనాలు

### -నేటి నుంచి రైతు సేవా కేంద్రాల్లో నమోదు

### -రాగుల కొనుగోలు కేంద్రం పరిశీలనలో ఏడీఏ కృష్ణయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రభుత్వ ఆదేశాల మేరకు 40 శాతం సబ్సిడీతో రైతులకు వేరుశనగ విత్తన కాయలను అందజేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కృష్ణయ్య తెలిపారు. హిందూపురం మండలం మణేసముద్రంలో రాగుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన మండల వ్యవసాయ అధికారి సురేంద్ర నాయక్, పీఏసీఎస్ చైర్మన్ శంకరప్పలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న రాగుల కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఏడీఏ కృష్ణయ్య మాట్లాడుతూల ఖరీఫ్ 2026-27 సీజన్‌కు సంబంధించి 40 శాతం సబ్సిడీపై వేరుశెనగ విత్తనాల పంపిణీ కోసం గురువారం నుండి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో (ఆర్ఎస్‌కే) నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. వేరుశెనగ సాగు చేయనున్న రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకుని ప్రభుత్వ సబ్సిడీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేరుశెనగ విత్తనాల 30 కిలోల బస్తా పూర్తి ధర రూ.3,060 కాగా అందులో 40 శాతం సబ్సిడీగా రూ.1,224 ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. రైతులు తమ వాటాగా రూ.1,836 చెల్లించి నమోదు చేసుకుంటే విత్తన కాయలు అందజేయనున్నట్లు చెప్పారు. సాగు విస్తీర్ణాన్ని బట్టి ఒక్కో రైతుకు ఒక బస్తా నుంచి మూడు బస్తాల వరకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మణేసముద్రం రాగుల కొనుగోలు కేంద్రంలో కనీస మద్దతు ధర రూ.4,886 ప్రకారం జరుగుతున్న కొనుగోళ్లను పరిశీలించిన అధికారులు, రైతులు తమ పంటను నేరుగా కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. రైతులకు పారదర్శకంగా సేవలు అందించి కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. రైతులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 04 జూన్ 2026

## నరకయాతన అనుభవిస్తున్న ఓ మహిళకు జనసేన నాయకుడు తపసి మురళీ రెడ్డి ఆశాదీపంగా నిలిచారు



ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి

జీవనోపాధి కోసం విదేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయి నరకయాతన అనుభవిస్తున్న ఓ మహిళకు జనసేన నాయకుడు తపసి మురళీ రెడ్డి ఆశాదీపంగా నిలిచారు.చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీకి చెందిన భాగ్యవతి అనే మహిళ పీలేరుకు చెందిన ఒక ఏజెంట్‌ను నమ్మి బతుకుదెరువు కోసం కువైట్ వెళ్ళింది. అయితే అక్కడ ఆమె అనుకోని కష్టాలు ఎదుర్కొంటూ, తీవ్ర ఇబ్బందుల నడుమ నరకం చూసింది. తనను ఎలాగైనా రక్షించాలంటూ ఆమె సోషల్ మీడియాలో కన్నీరుమున్నీరవుతూ పోస్ట్ చేసిన వీడియో వైరల్‌గా మారింది. ఆ వీడియో చూసి చంద్రగిరి మండల జనసేన పార్టీ నాయకులు తపసి మురళీ రెడ్డి తక్షణమే స్పందించారు. భాగ్యవతి పరిస్థితిపై తపసి మురళీ రెడ్డి మానవీయ కోణంలో అత్యంత వేగంగా చొరవ తీసుకున్నారు. కాలయాపన చేయకుండా బాధితురాలి ఆవేదనను, ఆమె పడుతున్న ఇబ్బందులను ఏపీ ప్రభుత్వంలోని పెద్దల దృష్టికి తీసుకువెళ్లారు. మురళీ రెడ్డి అందించిన సమాచారంతో ఏపీ ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన కదిలింది. కేంద్ర విదేశాంగ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, కువైట్‌లో చిక్కుకున్న భాగ్యవతిని సురక్షితంగా రక్షించి, తిరిగి ఇండియాకు తీసుకువచ్చేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ విషయాన్ని బలంగా తీసుకెళ్లడంలో మురళీ రెడ్డి చూపిన చొరవ వల్లే ఈ ఆపరేషన్ వేగంగా సాధ్యమైంది. ప్రభుత్వ అండతో సురక్షితంగా స్వదేశానికి చేరుకున్న భాగ్యవతి, ఆమె కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు కొండంత అండగా నిలిచిన కాపాడిన జనసేన నేత తపసి మురళీ రెడ్డికి, ఏపీ ప్రభుత్వానికి, అలాగే ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన మీడియా ప్రతినిధులకు బాధితురాలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా తపసి మురళీ రెడ్డి మాట్లాడుతూ, భారతీయ మహిళలు ఎవరూ కూడా దళారులు, కేటుగాళ్లయిన ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని, విదేశాలకు వెళ్లే ముందు అన్ని విషయాలు సరిచూసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక మహిళ ఆపదలో ఉన్నప్పుడు తపసి మురళీ రెడ్డి స్పందించిన తీరు, ఆమెను సురక్షితంగా రప్పించడంలో చూపిన తెగువపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి, అవినాష్ కుమార్,కు సాధార స్వాగతం.



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

మంగళవారం రాత్రి రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకున్న, భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్,కుతిరుమల, తిరుపతి పర్యటనలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఆర్ డి ఓ భానుప్రకాష్ రెడ్డి, తహసీల్దార్ లు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## గంగమ్మ జాతర్లకు వెంకన్న సారె సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ హరిపురం కాలనీ, చెంచువారి కాలనీలలో జరుగుతున్న గంగమ్మ జాతర్లకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారెను సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు, చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డిమోహిత్‌రెడ్డి పట్టువస్త్రాలు అందజేశారు. ముందుగా హరిపురం కాలనీలోని నడివీధి గంగమ్మకు సారెను అందజేసి పూజలు చేశారు. అనంతరం చెంచువారి కాలనీలో అమ్మవారికి సారెను అందించారు. వెంకన్న ఆలయం నుంచి వచ్చిన సారెకు గ్రామపెద్దలు, జాతర నిర్వాహకులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాదవరెడ్డి, మాజీ ఎంపీపీ మూలం చంద్ర మోహన్ రెడ్డి, జడ్పీటీసీ రత్నమ్మ, మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వర రెడ్డి, పేరూరు మాజీ సర్పంచ్ దామినేటి కేశవులు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి భానుకుమార్ రెడ్డిలతో పాటు స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.



## నెన్నూరులో గంగమ్మ జాతరకు సారె సమర్పణ



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామంలో జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతరకు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం నుంచి బుధవారం పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలతో సారెను సమర్పించారు. రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సారెను తీసుకురాగా గ్రామస్తులు, జాతర నిర్వాహకులు ఎదురేగి స్వాగతం పలికి అమ్మవారికి సమర్పించి దర్శనం చేయించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు. నెన్నూరు గ్రామంలోని పార్టీ నేతల ఇళ్లకు వెళ్లి ఆత్మీయ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండల పార్టీ నాయకులు, నెన్నూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాత్రికి రాత్రే గిరిజన కాలనీలో వెలుగులు నింపిన ఎంపీడీవో మరియు పెద్ద కనపర్తి సచివాలయ సిబ్బంది

### జనసేన పార్టీ పేట బ్రదర్స్ మిత్రబృందం



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

తొట్టంబేడు మండలం పిల్లమేడు గిరిజన కాలనీలో వీధిలైట్ల గురించి జరుగుతున్నటువంటి సమస్య ప్రచారం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి రాత్రికి రాత్రే వీధిలైట్లు వేయించడం జరిగింది, ఈ విషయం పట్ల గిరిజనులు స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి జనసేన పార్టీ నాయకులకు మరియు ఎంపీడీవో కి, సచివాలయం సిబ్బంది కి ధన్యవాదాలు తెలపడం జరిగింది, సంతోషించదగ్గ విషయమేమిటంటే ఎంపీడీవో గారు విధి నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ట్రైనింగ్ లో ఉన్నారు, ఇక్కడ లేకున్నా సరే సమాచారం వచ్చిన గంటల వ్యవధిలోని స్పందించి గిరిజన కాలనీలో వెలుగులు నింపడం జరిగింది ఆయన చూపించినటువంటి నిబద్ధత పట్ల కూటమి ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు.

## పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్

### సత్యవేడు లో ప్రారంభించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడులొ పేదలు, కార్మికులు, విద్యార్థులు, వృద్ధులు మరియు సామాన్య ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో సత్యవేడు పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పేదల ఆహార భద్రత కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, రోజువారీ కూలీలు, చిరు వ్యాపారులు, ప్రయాణికులు తక్కువ ఖర్చుతో పరిశుభ్రమైన, పోషక విలువలు కలిగిన ఆహారం పొందేందుకు అన్న క్యాంటీన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గతంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడిన ఈ పథకాన్ని మరింత మెరుగైన విధంగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, నిరుపేదలు, వృద్ధులు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఈ అన్న క్యాంటీన్లు అండగా నిలుస్తాయని చెప్పారు. అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భోజన సదుపాయాలను ఎమ్మెల్యే పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ సుందర్రామిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి గంగమ్మ తల్లికి 'సారె' సమర్పించిన మాజీ దేవస్థాన చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు





ప్రజాభూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్ట ప్రాంతంలో కొలువైన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా 'సారె'ను ఘనంగా సమర్పించారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ పవిత్ర కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలకు చేరుకున్న అంజూరు తారక శ్రీనివాసులుకు గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు.అనంతరం మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఆయన సాంప్రదాయబద్ధంగా సారెను తలపై మోస్తూ ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. సారె సమర్పణ అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అంజూరు తారక శ్రీనివాసులును అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి,తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులతో గత 18 ఏళ్లుగా ప్రతి సంవత్సరం ఈ వార్షిక జాతర మహోత్సవంలో సాంప్రదాయబద్ధంగా సారె సమర్పించే భాగ్యం నాకు కలుగుతోంది. కొండమిట్ట ప్రాంత ప్రజలతో పాటు, శ్రీకాళహస్తి పట్టణ ప్రజలందరిపై గంగమ్మ తల్లి చల్లని చూపు ఉండాలని, అందరికీ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు చేకూరాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను."ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య,పుట్టం రాజా ముదిరాజ్,శ్రీవారి సురేష్,ఆవుల శ్రీనివాసులు,శంకర్, షఫీ,చెంబెటి సురేష్,గోపి,బాలాజీ,రమణ,శ్రీను, విజయ్,మనీ,దినేష్, మహేష్,మహదేశ్, ప్రసాద, ఆఫీస్, పెద్ద సంఖ్యలో భక్తులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## రూ.16.88 లక్షల విలువైన గంజాయి మరియు వాహనం స్వాధీనం -- ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులు అరెస్ట్






ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపిఎస్ ఆదేశాలు మరియు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీసు శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అంతర్రాష్ట్ర గంజాయి రవాణా ముఠాలను గుర్తించి కట్టడి చేయడం, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా రక్షించడం, విద్యాసంస్థలు మరియు ప్రజా ప్రాంతాల పరిసరాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసు అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్-డివిజన్ పోలీసు అధికారి జే.వెంకటనారాయణ పర్యవేక్షణలో, చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి..శ్రీధర్ నాయుడు ఆధ్వర్యంలో, యాదమరి ఎస్ఐ శ్రీ ఈశ్వరయ్య, పోలీసు సిబ్బంది మరియు డిప్యూటీ తహసీల్దార్ శ్రీమతి ఆర్. జయంతి గారికి అందిన కచ్చితమైన సమాచారం మేరకు నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీలలో భారీ స్థాయిలో గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుని , ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేశారు.యాదమరి పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంపై వెంటనే స్పందించిన పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న =వఋబశ్రీ ఐబర్వతీ కారును 02-06-2026 మధ్యాహ్నం 3.30 సమయంలో తిరుపతి నుండి బెంగళూరుకు వెళ్ళు హైవే యాదమరి మండల పరిధిలోని, వరిగిపల్లి జంక్షన్ నుండి దీూచీూ హోటల్ సర్వీస్ రోడ్డు బానయ్య ఇంటికి 100 మీటర్ల దూరంలో సదరు కారును తనిఖీ చేయగా, వాహనంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రహస్య అరల్లో అత్యంత చాకచక్యంగా దాచిపెట్టిన 39.6 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు ఒడిశా రాష్ట్రం నుండి గంజాయిని అక్రమంగా సేకరించి, ఆంధ్రప్రదేశ్ మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరుకు తరలిస్తున్నట్లు అంగీకరించారు. అక్కడ కిలో గంజాయిని సుమారు రూ.30 వేల చొప్పున విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ అక్రమ రవాణా ముఠాలో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలడంతో వారిని గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టాయి.నిందితులపై 1985 లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా యువత భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని సమూలంగా నిర్మూలించేందుకు చిత్తూరు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. మాదక ద్రవ్యాల వ్యాపారంపై ఎలాంటి రాజీ ఉండదని, ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన తెలిపారు. సమాజాన్ని మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, యువత, విద్యాసంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అరెస్టు చేసిన నిందితులు: దీక్షిత్ సుక్రిత్ (22 సం.లు), తండ్రి సోమనాథ్ సుక్రిత్ ఏ అర్జున్ సుక్రిత్, బానూర్ గ్రామం, తర్లకోట పోస్టు, ఓర్కల్ మండలం, మాల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం. : మురళీధర్ బురడీ (33 సం.లు), తండ్రి శ్యామ బురడీ, బదేల్ గ్రామం, నందపూర్ తాలూకా, కోరాపుట్ జిల్లా, ఒడిశా రాష్ట్రం. స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు : 39.6 కిలోల నిషేధిత గంజాయి (అంచనా మార్కెట్ విలువ రూ.11.88 లక్షలు) =వఋబశ్రీ ఐబర్వతీ కారు, రెండు మొబైల్ ఫోన్లు రెండు నకిలీ నంబర్ ప్లేట్లు మొత్తం స్వాధీనం చేసుకున్న ఆస్తుల విలువ రూ.16.88 లక్షలు (రూ.11.88 లక్షల విలువైన గంజాయి మరియు రూ.5 లక్షల విలువైన వాహనం స్వాధీనం)

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ -2026) కార్యక్రమంపై సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్,రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్

### తిరుపతి జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి,బుధవారం అమరావతి సచివాల యం నుండి ఓటరు జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ -2026) కార్యక్రమం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి ఈ ఓ.వివేక్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో సమీక్షించిగా తిరుపతి జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ.. ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు మరియు అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ ఐ ఆర్ -2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఓటర్ల జాబితా వివరాల ను కచ్చితంగా డూప్లికేట్ నమోదు గుర్తింపు, చిరునామా మార్పులు, చేర్పులు మరణించిన మరియు ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను బిఎల్ వో లు ఇంటింటికి వెళ్లి సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన చేపట్టి ఓటరు జాబితాల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## పూడిపోయిన డ్రైనేజీ కాలువ పరిశీలించిన డిఎల్పిఓ,డిడిఓ- రెడ్డప్ప

### వేము దినకర్ బాబు ఫిర్యాదుతో కదిలిన అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు గ్రామంలోని హరిజనవాడ నుండి చర్చ్ కాంపౌండ్ మీదుగా ప్రవహించే ప్రధాన డ్రైనేజీ కాలువ చర్చి కాంపౌండ్ ప్రాంతంలో పూడిపోయి, చివరి భాగంలో ఆక్రమణకు గురైన డ్రైనేజీ కాలువను డిఎల్పిఓ,డీడీఓ రెడ్డప్ప బుధవారం పరిశీలించారు.కాలువ పూడిపోవడంతో పాటు చివరిభాగంలో ఆక్రమణ జరగడం వల్ల డ్రైనేజీ నీరురోడ్డుపై ప్రవహిస్తూ స్థానికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది.దుర్వాసనతో పాటు మురుగునీరు నిల్వ ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు.స్థానికంగా నివాసం ఉంటున్న టిడిపి నాయకుడు వేము దినకర్ బాబు గత నెలలో ఈ సమస్యపై స్థానిక,జిల్లా, డివిజన్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ,డీడీఓ రెడ్డప్పతో పాటు ఎంపీడీవో సాయిప్రసాద్,డిప్యూటీ ఎంపీడీవో దేవదానం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకుడు వేము దినకర్ బాబు డ్రైనేజీ కాలువ సమస్య, ఆక్రమణ పరిస్థితిని డీఎల్పిఓ,డీడీఓకు పూర్తిగా వివరించారు. అనంతరండిఎల్పిఓ,డీడీఓ రెడ్డప్ప మాట్లాడుతూ, డ్రైనేజీ కాలువపూడిపోవడం,చివరి భాగంలో పొలాల యజమానులు అడ్డుకట్ట వేయడం వల్ల సమస్య ఏర్పడినట్లు గుర్తించామని తెలిపారు.తమ పొలాల్లోకి డ్రైనేజీ నీరు వస్తోందని సంబంధిత భూయజమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.కాలువ అసలు విస్తీర్ణం ఎంతవరకు ఉందో సర్వే చేయించి,తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వేము దినకర్ బాబు అధికారులను కోరారు.

## నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో సామూహిక శ్రీమంతాలు



ప్రజా భూమి ప్రతినిధి చిల్లకూరు.

నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం కడివేడు పంచాయతీ పరిధిలోని నిధులు రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ నిర్వాహకులు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీలో నమోదైన ఇద్దరు మహిళలు గర్భవతులై ఉన్నందున వారిని గుర్తించి వారికి ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడీ కేంద్రం సిబ్బంది గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఇద్దరు మహిళలకు సామూహిక శ్రీమంతం నిర్వహించారు. గర్భవతులైన ఇద్దరు మహిళలకు చీరలు పసుపు కుంకుమ గాజులుతో వారికి శ్రీమంతం నిర్వహించారు. అనంతరం వేసవిలో వడగాల్పులు తగలకుండా వారికి ఉపశమనం కలిగించే నిమిత్తం హోమియో మందులను కూడా కాలనీవాసులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి అంగన్వాడి సిబ్బంది గర్భవతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ

**చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైఎస్సార్సీపీ పోరు బాట**

**"వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో పోస్టర్, బుక్ లెట్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే.**

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ మరియు బుక్‌లెట్ ను ఆవిష్కరించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి శ్రేణులు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని అయన విమర్శించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన నమ్మశక్యం కాని హామీలు, మాయమాటలు నమ్మి ఓటు వేసినందుకు ప్రజలు ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నారని వారు పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి గారు చేసిన మేలును, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. గతంలో జగనన్న ప్రభుత్వం ఎటువంటి ప్రచారం లేకుండా ప్రతి నెలా పింఛన్లు అందిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కేవలం ప్రచారం కోసమే ఆర్భాటం చేస్తోందని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు వరి మద్దతు ధర లభించడం లేదని, ఎరువుల కొరత వేధిస్తోందని, ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక చదువులు ఆపేసి పనులకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన ఈ 'వెన్నుపోటు' పాలనను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జూన్ 4 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,కోగిలి సుబ్రమణ్యం, గున్నేరు కిషోర్ రెడ్డి, ఉత్తరాజి సర్వన కుమార్,బుల్లెట్ జై శ్యామ్ రాయల్, కంటా ఉదయ్ కుమార్,మున్నా రాయల్,శ్రీవారి సురేష్,పులి రామచంద్ర,శివకుమార్ యాదవ్, చెంచయ్య నాయుడు, మధు రెడ్డి, మహబూబ్ బాషా, జూమ్లేష, గౌస్ బాషా, కుమార్,వయ్యాల మనోహర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం నాయుడు, గంగిరెడ్డి,మణి నాయుడు,శ్రీరాముల్ రెడ్డి, అల్లయ్య,కాణిపాకం సురేష్, పసలు కృష్ణయ్య, చింతా రాజేంద్ర, సాగిర బి, మోహన ప్రియా,ఆవుల శ్రీనివాసులు, నాగార్జున రెడ్డి ,బత్తి శెట్టి,బాబు, చంగల్ రాయలు, అస్లాం, సునీల్, మల్లీ మొదలియార్, గంగాధరం, సర్వనా,రంగయ్య,నారాయణ, రాజేంద్ర,భాను,చుక్కల నిడిగలు ఎల్లయ్య,జయకృష్ణ, జీవీకే రెడ్డి. రాజేంద్ర.తదితరులు ఉన్నారు.

# పులికాట్ మత్స్యకారుల సమస్య పరిష్కారానికి కేంద్రం చర్యలు

**ఎంపీ గురుమూర్తి ప్రస్తావనకు కేంద్ర మత్స్యశాఖా మంత్రి సానుకూల స్పందన**

ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి



పులికాట్ సరస్సులో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మత్స్యకారుల మధ్య తరచూ తలెత్తుతున్న అంతరాష్ట్ర సరిహద్దు వివాదాల పరిష్కారం కోసం తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి పార్లమెంట్ వేదికగా చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గత పార్లమెంట్ సమావేశాల్లో లోక్‌సభలో రూల్ 377 కింద ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తికి కేంద్ర మత్స్య, పశు సంవర్ధక మరియు పాడి పరిశ్రమల శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ అధికారికంగా సమాధానం ఇచ్చారు. పులికాట్ సరస్సు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మత్స్యకార కుటుంబాలు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నాయని, అయితే ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి మట్టం తగ్గిపోవడం, సముద్ర ముఖద్వారాలు పూడిపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన మత్స్యకారులు ఒకే ప్రాంతంలో చేపల వేటకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని కేంద్ర ప్రభుత్వం గుర్తించినట్లు మంత్రి తన సమాధానంలో పేర్కొన్నారు. ఈ పరిస్థితుల కారణంగానే రెండు రాష్ట్రాల మత్స్యకారుల మధ్య తరచూ సరిహద్దు వివాదాలు, ఘర్షణలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం రాయదొరువు సముద్ర ముఖద్వారం పునరుద్ధరణకు ప్రతిష్టాత్మక ప్రాజెక్టును చేపట్టినట్లు వెల్లడించారు. రూ.133.11 కోట్ల అంచనా వ్యయంతో అమలు చేస్తున్న ఈ ప్రాజెక్టుకు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖతో పాటు పోర్టులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖల నుంచి అవసరమైన అన్ని అనుమతులు లభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సముద్ర జలాల ప్రవాహం మెరుగుపడి సరస్సు పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణకు దోహదపడటంతో పాటు చేపల ఉత్పత్తి పెరుగుతుందని, దాదాపు 20 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర మంత్రి వివరించారు. అదేవిధంగా ప్రస్తుతం మత్స్యకారుల మధ్య తలెత్తుతున్న వివాదాలను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల అధికారులతో కూడిన సంయుక్త పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల జిల్లా స్థాయి అధికారులతో జాయింట్ మానిటరింగ్ కమిటీ పనిచేస్తోందని, ఈ ఏడాది ప్రారంభంలో నిర్వహించిన శాంతి సమావేశాలు మరియు సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం రెండు రాష్ట్రాలు సమన్వయంతో గస్తీ చర్యలను మరింత ముమ్మరం చేశాయని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల జల పరిధిలోకి అక్రమంగా ప్రవేశించే పడవలపై కఠిన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఇటీవల మే 7వ తారీఖున నిర్వహించిన ప్రాంతీయ మత్స్య వనరుల నిర్వహణ మండలి సమావేశంలో కూడా పులికాట్ సమస్యపై కేంద్ర ప్రభుత్వం సమీక్ష నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. తీర ప్రాంత రాష్ట్రాలు తమ సముద్ర మత్స్య వేట నియంత్రణ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, రాష్ట్రాల మధ్య సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయడం, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ పులికాట్ సరస్సు పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న వేలాది మత్స్యకార కుటుంబాల జీవనోపాధికి సంబంధించిన అత్యంత కీలకమైన సమస్యను పార్లమెంట్‌లో ప్రస్తావించిన అనంతరం కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం సంతోషకరమన్నారు. మత్స్యకారుల భద్రత, ఉపాధి పరిరక్షణతో పాటు వారి మధ్య నెలకొంటున్న వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సమన్వయం చేస్తూ కృషి కొనసాగిస్తానని తెలిపారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు సంబంధించిన సమస్యలను కేంద్ర స్థాయిలో బలంగా వినిపిస్తూ వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, పులికాట్ మత్స్యకారుల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు తన ప్రయత్నాలు కొనసాగుతాయని ఎంపీ గురుమూర్తి స్పష్టం చేశారు.

# సూళ్లూరుపేట జెడ్పీ హైస్కూల్‌లో అనుమానితులకు డ్రగ్ టెస్టులు

**వ్యసనం మానుకుంటే సన్మానం.. లేదంటే కఠిన కేసులు.**

**సమాచారం కోసం '112'కు పిలవాలన్న నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు .**

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.




తిరుపతి జిల్లాను గంజాయి రహితంగా మార్చేందుకు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ సరికొత్త కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా నాయుడుపేట సబ్ డివిజన్ పరిధి లోని సూళ్లూరుపేట సీఐ, ఎస్ఐ ల ఆధ్వర్యం లో జరిగిన ఈ తనిఖీలలో గంజాయి ముఠాల ను జెడ్పీ హైస్కూల్‌లో అనుమానితులకు వినూత్నమైన "ఎన్డిపిఎస్ డ్రగ్ టెస్ట్ కిట్" ద్వారా యూరిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ.. గంజాయి సేవించిన వారు గత రెండు నెలల కాలంలో ఎప్పుడు తాగినా ఈ కిట్ ద్వారా పాజిటివ్ అని తేలిపోతుందని హెచ్చరించారు. పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని విచారించి గంజాయి సప్లయర్ల నెట్‌వర్క్‌ను గుప్పిట్లోకి తీసుకుంటామన్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వారిపై, వలస కార్మికుల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచామని.. గంజాయి ముఠాల బ్యాంక్ లావాదేవీలను సైతం స్టడీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. గంజాయికి బానిసలైన వారు మారడానికి 2 నుండి 3 నెలల సమయం ఇస్తామని, అలవాటు మానుకుంటే కుటుంబ సభ్యుల సమక్షంలో సన్మానిస్తామని, లేనిచో కఠిన కేసులు పెడతామని స్పష్టం చేశారు. స్కూళ్లు, కాలేజీలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని.. గంజాయి సమాచారం తెలిస్తే తక్షణమే '112' నెంబర్‌కు తెలపాలని కోరారు.

# మట్టి మాఫియా ఆగడాలను అరికట్టండి

ప్రజా భూమి ప్రతినిధి నగరి.



ఈరోజు నగరి నియోజకవర్గంలో ప్రకృతి వనరులైన కొండలు గుట్టలు చెరువులు పూర్తిగా మట్టి మాయం చేశారు. ఇప్పుడు చిన్న గుంటలను కూడా వదలని మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలి. సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య నగరి సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నగరి చుట్టూ ఉన్న కొండలు గుట్టలు కనుమరుగవుతున్నాయి దీనివలన



పర్యావరణం దెబ్బతింటూ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొండలు గుట్టలు తరిగిన వెంటనే చెరువుల్లో ఉన్న మట్టిని తీసినరు చెరువుల మట్టి కూడా పూర్తయిన వెంటనే గుంటల్లో మట్టిని తోడేస్తున్నారు ఈ సమస్యను మన నగరి శాసనసభ్యులు దృష్టి కూడా తీసుకెళ్తామని నాయకులు అన్నారు. ఈరోజు నత్తం కండ్రిగ లోని మాలగుంటలో గత రెండు రోజులుగా అక్రమంగా మట్టి తోలుచున్నారు ఇది గుర్తించిన గ్రామ ప్రజలు వెంటనే అధికారులకు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఎమ్మార్వో గారు స్పందించారు కానీ మట్టి తోలింది ఎవరని ఎక్కడికి మట్టి పోయింది దీనికి బాధ్యులు ఎవరు దేని పైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఈరోజు గ్రామస్తులతో కలిపి సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ అధ్యక్షతన గుంటలో నిరసన తెలియపరచడం జరిగింది. ఈరోజు నగరి చుట్టుపక్కల ఉన్న కొండలను గుట్టలను చెరువులో మట్టిలను పూర్తిస్థాయిలో జాతీయ రహదారుల పేరుతో పూర్తిగా ధోచేశారు. అయినా కొంతమంది ఇప్పటికీ మట్టి మాఫియా వాళ్ళు చిన్న గుంటలను కూడా వదలకుండా ప్రభుత్వ భూములు దోచేస్తున్న ఇక్కడున్నటువంటి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఏం చేస్తుందో అర్థం కాదు, అధికార యంత్రంగం చూసి చూడనట్టు ఈరోజు వ్యవహరిస్తున్నారు దీని వలన పూర్తిగా మట్టి మాఫియా రెచ్చిపోతూ ఎక్కడ దొరికిన మట్టి అక్కడ తోడేస్తున్నారు. నత్తం కండ్రిలోనే మాలకుంటలో తోడేసిన మట్టికి బాధ్యులు ఎవరు, ఎవరు పైన చర్యలు తీసుకున్నారా చెప్పాల్సిన బాధ్యత అధికార యంత్రాగం పైన ఉంది . బాధ్యతలను గుర్తించి వాళ్ళు పైన కేసులు పెట్టి వాళ్ళ దగ్గర నుంచి డబ్బులు వసూలు చేసి ఆ గుంటను అభివృద్ధి చేయాలని సిపిఐగా డిమాండ్ చేస్తునం లేని పక్షంలో ఎమ్మార్వో కార్యాలయం దగ్గరకు గ్రామస్తులతో కలిసి ధర్నా చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్ నత్తం కండ్రిగ కమిటీ అధ్యక్షులు మహేంద్ర ,రాజు వేలు నాగూరు జేమ్స్ కుందెమ్మ నందిని సీతా మంగటమ్మ పొన్నెమ్మ పాల్గొన్న గ్రామస్తులు.

# ప్రపంచ వేదికపై ప్రకృతి వ్యవసాయానికి అరుదైన గౌరవం

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయానికి "ఆహార గ్రహ పురస్కారం--2026" దక్కడం గర్వకారణం: తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎ. షణ్ముగం ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆధారిత ప్రకృతి వ్యవసాయం




ప్రపంచ వేదికపై మరోసారి తన ప్రత్యేకతను చాటుకోవడం పట్ల తిరుపతి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎ. షణ్ముగం హర్షం వ్యక్తం చేశారు. స్వీడన్‌కు చెందిన కర్ట్ బర్గ్‌ఫోర్స్ ఫౌండేషన్ అందించే "ఆహార గ్రహ పురస్కారం--2026"కు ఆంధ్రప్రదేశ్ సామాజిక ఆధారిత ప్రకృతి వ్యవసాయం ఎంపిక కావడం రాష్ట్ర ప్రభుత్వానికి, రైతు సాధికార సంస్థకు, రాష్ట్ర రైతాంగానికి గర్వకారణమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన ఆహార వ్యవస్థల నిర్మాణం, వ్యవసాయ రంగంలో సుస్థిర మార్పులను ప్రోత్సహించే కార్యక్రమాలకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం అందజేస్తారని, ప్రపంచంలోనే అత్యంత ప్రముఖమైన పర్యావరణ పురస్కారాలలో ఇది ఒకటిగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఈ పురస్కారం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయ నమూనా అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు పొందిందని ఆయన అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, రైతు సాధికార సంస్థ కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు టి. విజయకుమార్, ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. రామారావులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిస్తూ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న మహిళా రైతులకు, రైతు సోదరులకు ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి ఈ అంతర్జాతీయ గుర్తింపు మరింత ప్రేరణగా నిలిచి, సుస్థిర వ్యవసాయ విధానాల విస్తరణకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# టిడిపి యూనిట్ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు ప్రకారం, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు ఈ రోజు గూడూరు 2వ పట్టణం లో 4వ క్లస్టర్, 15వ యూనిట్ సమావేశం 15వ యూనిట్ ఇంచార్జ్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా గూడూరు నియోజకవర్గ పరిశీలకులు మరియు రాష్ట్ర కార్యదర్శి



శ్రీమతి లక్ష్మి ప్రసన్న, 4వ క్లస్టర్ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిల్లు చెంచురామయ్య పాల్గొనడం జరిగింది. ఈ సమావేశం లో గూడూరు 2వ పట్టణం వీరారెడ్డి పల్లి ప్రాంతం లోని 27,28,29 వార్డులలో మంచినీటి కొరత తీవ్రం గా ఉన్నందున, 1000 ఖ. నా. వాటర్ ట్యాంక్ నిర్మించాలని యూనిట్ ఇంచార్జ్ ప్రతిపాదించగా, మూడు వార్డులకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు, బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు ఏకగ్రీవం గా ఆమోదించడం జరిగింది. ఈ సమావేశం లో 27,28,29 వార్డుల అధ్యక్ష, కార్యదర్సులు, 09,10,11,13,20 బూత్ కన్వీనర్లు, బూత్ కో కన్వీనర్లు, ముఖ్య టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవాలయానికి బస్సులు సౌకర్యం కల్పించిన ఏపీఎస్ఆర్టీసీ యాజమాన్యం

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం నందు ఈరోజు నూతనముగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.ఆదేశాల మేరకు ఏపీఎస్ఆర్టీసీ వారు రీజనల్ మేనేజర్ జగదీష్. మంగళం డిపో మేనేజర్ సుధాకర్.ట్రాఫిక్



ఇన్స్పెక్టర్ స్టార్ కృష్ణ.సహకారంతో తిరుపతి గుడిమల్లం, గుడిమల్లం టు శ్రీకాళహస్తి నకు ప్రత్యేక ప్యాకేజీలుగా బస్సులను ఏర్పాటు చేయడం జరిగినది ఈరోజు మొదటిగా ట్రయల్ రన్ జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు. కార్యనిర్వాహణాధికారి మరియుట్రాఫిక్ ఇన్స్పెక్టర్ స్టార్ కృష్ణ.పాల్గొన్నారు ఈ బస్సులో ప్రయాణించే భక్తులకు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం వారు మంగళ వాయిద్యాలతో ఆహ్వానించారు వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు చేసి మరల ఆ బస్సులను తిరిగి శ్రీకాళహస్తినకు వెళ్ళు విధముగా ఏర్పాటు చేశారు శ్రీకాళహస్తి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సానుకూలంగా స్పందించి వారికి దర్శన ఏర్పాటు చేశారు ఈ ట్రైల్ రన్ లో భాగంగా ఈరోజు మొదటి ట్రిప్పు నందు ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు.భక్తులతో కలిసి బస్సు తిరుపతి నుండి గుడిమల్లం , గుడిమల్లం నుండి శ్రీకాళహస్తి నకు భక్తులతో కలిసి ప్రయాణం చేశారు ఈ బస్సులు ప్రతిరోజు మూడు ట్రిప్పుల బస్సులు దేవాలయము నకు వస్తాయి ఒక టికెట్ విలువ 105 రూపాయలు ఈరోజు మొదటి ట్రిప్పు నందు 70 మంది భక్తులు రెండవ ట్రిప్పు మధ్యాహ్నం రెండు గంటలకు నందు 50 మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# పేదవాడి ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ ప్రారంభించిన కూరపాటి శంకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



పేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను సత్యవేడులో టీడీపీ నియోజకవర్గ ప్రోగ్రామ్స్



కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజన సేవలను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్లలో భాగంగా సత్యవేడులో ప్రారంభమైన ఈ క్యాంటీన్ 270వ అన్నా క్యాంటీన్‌గా నిలిచిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, రూ.5కే నాణ్యమైన భోజనం అందించే అన్నా క్యాంటీన్లు పేదలు, కార్మికులు, వృద్ధులు, దూర ప్రాంతాల నుంచి ప్రభుత్వ ఆసుపత్రులు, కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. పేదవాడి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ పేద ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తుందని, అన్నా క్యాంటీన్లు అందుకు నిదర్శనమని అన్నారు. పేదవాడి కడుపు నింపే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు. పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యం.. అందుకే అన్నా క్యాంటీన్" అని కూరపాటి శంకర్ రెడ్డి పేర్కొన్నారు.

# పంచాయతీ గ్రామ సమస్యల పై సమావేశం నిర్వహించిన మండలప్రెసిడెంట్ ముని చంద్రారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



నారా చంద్రబాబునాయుడు. సూచనల మేరకు శాసనసభ్యులు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి. ఆదేశాలతో శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం క్లస్టర్ 8 పరిధిలో191, 192,193,194,195,196 బూత్లకు సంబంధించిన అత్తూరు గ్రామపంచాయతీ, సురప్పా కాసెం గ్రామం పంచాయతీ, విపమాను పట్టెడ పంచాయతీలకు సంబంధించి మొదటి యూనిట్ సమావేశము ఎస్ నీలకంఠారెడ్డి. అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ యొక్క కార్యక్రమానికి గౌరవాధ్యక్షులుగా మండల పార్టీ అధ్యక్షుడు టీ ముని చంద్రారెడ్డి. క్లస్టర్ సి సుబ్రహ్మణ్య రెడ్డి. పాల్గొనడం జరిగినది. ఈ మూడు పంచాయతీలగ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కో- కన్వీనర్లు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని వారి గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను సమావేశంలో తెలియపరచి మండల పార్టీ అధ్యక్షుడు టీ ముని చంద్రారెడ్డి మరియు క్లస్టర్ సి సుబ్రహ్మణ్యం రెడ్డి వారి సమక్షంలో తీర్మానించడం జరిగినది.

# మంచి ఉన్నత విద్యను అందించడ మే లక్ష్యం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



మంచి ఉన్నత విద్యను అందించి దేశానికి ఉత్తమ పౌరులను అందించడమే లక్ష్యంగా కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం యూనివర్సిటీ స్థాపించడం జరిగిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ వెల్లడించారు. గూడూరు రెండో పట్టణ పరిధిలోని బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంలో కాంచీపురం శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం యూనివర్సిటీ స్పాట్ అడ్మిషన్ల కార్యక్రమం నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కంచి కామకోటి పీఠం జగద్గురు శ్రీ శంకరాచార్య స్వాములవారి మార్గదర్శకం తో యువతకు



క్రమశిక్షణ శిక్షణ విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించామని తెలిపారు అలాగే పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇస్తున్నామని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు ఆనిమెళ్ళ శివకుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కూడా విలువలతో కూడిన విద్యను అందించాలని లక్ష్యంతో యూనివర్సిటీ స్థాపించడమే కాకుండా పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వడం ఎంతో అభినందనీయమని అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిన్ వెంకటరమణ , సురేంద్ర మైధిలి ,బ్రాహ్మణ సంఘ సభ్యులు లలితమ్మ , పురుషోత్తం, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 04 జూన్ 2026

## తెలుగు దేశం పార్టీ యూనిట్ సమావేశాలలో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు 2వ పట్టణం 4 వ క్లస్టర్ 18,15 యూనిట్లు సమావేశాలలో యూనిట్ ఇంచార్జ్ లు అబ్బుల్ రహీమ్, ఇశ్రాయేల్ కుమార్ ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గా పలువురు మాట్లాడుతూ పేదల పక్షపాతి, ప్రజాసేవకుడైన ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబం తో సంతోషం గా ఉండాలని, రాజకీయం గాఇంకా ఉన్నత పదవులు పొంది ప్రజాసేవలో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో 4వ క్లస్టర్ కు సంబందించిన క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్ లు, యూనిట్ కో ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్ లు, బూత్ కో కన్వీనర్ లు, ఎ. ఎం. సి. డైరెక్టర్, దేవస్థానం మెంబర్లు, వార్డుల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## సోమిశెట్టి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,




గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్యులు ఏ.ఎం.సి వైస్ చైర్మన్ సోమిశెట్టి చెంచు రామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.అనంతరం భారీ అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల అభివృద్ధి కొరకు పనిచేస్తున్న ప్రజల ఎమ్మెల్యే గా గుర్తింపు పొందారు అన్నారు. భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని పేర్కొన్నారు. భవిష్యత్ లో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని ,భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి సాయి కృష్ణ , వల్లంకొండ వెంకట సుబ్బయ్య, వల్లంకొండ సతీష్, వల్లంకొండ సురేష్ ,,కొండాభాస్కర్ ,తాలంకి సురేష్ ,సొల్లేటి ప్రసాద్ ,వాయుగుండ్లసుధాకర్ ,గాద0 శెట్టి రత్తయ్య, జోగిపర్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడి నుండి 'డాక్టరేట్' అధినేతగా.. మాంబట్టు సెజ్ దిక్సూచి 'నాగార్జున రావు' విజయగాథ!

ప్రజా భూమి ప్రతినిధి తడ.



తాను పనిచేసిన మూతపడుతున్న కంపెనీనే కొని యజమానిగా నిలిచిన వైనం.రూ. 5 కోట్ల పెట్టుబడితో 150 మందికి ఉపాధి కల్పన.

**యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ కైవసం.**


పట్టుదల, నిరంతర శ్రమ ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని నిరూపించారు ప్రముఖ పారిశ్రామికవేత్త, మానవతావాది డాక్టర్ టి. నాగార్జున రావు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పుట్టి ఎలక్ట్రికల్ డిప్లొమా పూర్తి చేసిన ఆయన, తడ మండలం మాంబట్టు సెజ్‌కు ఒక సాధారణ కార్మికుడిగా అడుగుపెట్టారు. నేడు వందలాది మందికి మార్గదర్శిగా ఎదిగిన ఆయన జీవిత ప్రస్థానం యువతకు ఆదర్శప్రాయం.

**కార్మికుడే యజమాని అయితే..:** గతంలో మాంబట్టు సెజ్‌లోని ఒక సర్క్యూట్ బోర్డుల తయారీ కంపెనీలో నాగార్జున రావు కార్మికుడిగా పనిచేశారు. కాలక్రమేణా ఆ కంపెనీ మూతపడే స్థితికి చేరడంతో, పదిమందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఇద్దరు మిత్రుల సహాయంతో రూ. 5 కోట్ల పెట్టుబడితో ఆ సంస్థను తానే కొనుగోలు చేశారు. 2007లో "భారత్ సర్క్యూట్స్" పేరుతో ప్రస్థానాన్ని ప్రారంభించి, నేడు 150 మందికి పైగా కార్మికులకు ఉపాధి కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు.

**అంతర్జాతీయ పురస్కారాలు -- సేవా గుణం:** పారిశ్రామిక రంగంలో ఆయన చూపిన అంకితభావానికి గాను ప్రఖ్యాతి గాంచిన 'యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ' వారు నాగార్జున రావు కి "డాక్టర్ ఆఫ్ ఆంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇండస్ట్రీ" గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. అలాగే ఊటీలో 'ఇంటలిజెంట్ ఇండస్ట్రియలిస్ట్' అవార్డును కూడా అందుకున్నారు. వ్యాపారంతో పాటు చుట్టుపక్కల ప్రభుత్వ పాఠశాలలకు, నిరుద్యోగ యువతకు, కార్మికుల కుటుంబాలకు నిరంతరం ఆర్థిక సహాయం అందిస్తూ నిజమైన మానవతావాదిగా నిలిచారు. నాగార్జున రావు పారిశ్రామిక, సేవా ప్రస్థానానికి 'కాకతీయ దినపత్రిక' అభినందనలు తెలుపుతోంది.

## ముక్కంటి సేవలో సంగీత దర్శకుడు తమన్

ప్రజా భూమి ప్రతినిధి
శ్రీకాళహస్తి టౌన్



దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామివారి దర్శనానికి తమన్ , సంగీతం దర్శకుడు మరియు ఫింగర్స్ శ్రీకృష్ణ, శృతి రంజని, అద్వితీయ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు నాగరాజు, ఏ ఈ ఓ మోహన్, పురోహితులు అర్ధగిరి ప్రసాద్, ఏపీ పి ఆర్ ఓ రవి, దుర్గాప్రసాద్, అభిషేక్, సాయి. ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎలెక్టర్స్ మ్యాపింగ్‌పై బీఎల్వోలతో సమావేశం నిర్వహించిన అధికారులు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండలంలో ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎలెక్టర్స్ మ్యాపింగ్ అంశంపై మండలంలోని అన్ని బూత్ లెవల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బుధవారం స్థానిక కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులు బీఎల్వోలకు ఓటర్ల వివరాల సేకరణ,మ్యాపింగ్ ప్రక్రియ, ఇంటింటి ధృవీకరణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఓటరు వివరాలు కచ్చితత్వంతో నమోదు చేయాలని,కొత్త ఓటర్ల చేర్పు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాల సవరణలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎలెక్టర్స్ మ్యాపింగ్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని బీఎల్వోలకు ఆదేశించారు.సమావేశంలో మండలంలోని అన్ని బీఎల్వోలు పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో బీఎల్వోల పాత్ర కీలకమని అధికారులు పేర్కొన్నారు.

## చిరుధాన్యాల సాగు పై దృష్టి సారించండి..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



చంద్రగిరి మండల పరిధిలోని నారావారిపల్లి లో చిరుధాన్యాలపై సాగు పై ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆధ్వర్యంలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.రెడ్డి శేఖర్ అసోసియేట్ డీన్ జిల్లావ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ:ఇప్పుడు ఎవరినైనా ఎలా ఉన్నావు అని అడిగితే.. బీపీ షుగర్ థైరాయిడ్ ఒబేసిటీ అనేవి అందరికీ సాధారణ శారీరక సమస్యలు. ఇవే కాకుండా తరచూ మలేరియా టైఫాయిడ్ చికెన్ గున్యా వంటి విష జ్వరాలు మరియు అనేక అసాధారణ వ్యాధులకు ప్రతి ఒక్కరూ గురవుతున్నారు దీనికి ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారం లో సహజ పోషకాలే కాకుండా విష రసాయనాలు కూడా కలిసి ఉండటమే.హరిత విప్లవం కారణంగా అప్పటి పరిస్థితులలో పెరుగుతున్న జనాభా అవసరాలకు సరిపడా ఆహార ధాన్యాల కొరత ఏర్పడిన కారణంగా కలుపు మందులు పురుగుమందులు వాడకం రసాయన ఎరువుల వినియోగం పెరిగింది. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ దిగుబడినిచ్చే హై బ్రీడ్ రకాలను కూడా రూపొందించడం జరిగింది. మొక్కల్లో జన్యుపరమైన లోపాలను సవరించి జీన్ మాడిఫైడ్ మొక్కలను రూపొందించడం జరిగింది. గత ఐదు దశాబ్దాలుగా జరిగిన ఈ పరిణామాలు క్రమంలో ఇప్పుడు మానవ ఆరోగ్యం పై చాలా ప్రభావం చూపుతున్నాయి. ఐదు దశాబ్దాల క్రితం జొన్న సజ్జ రాగి ఊదర ఒరిగా సామ పంటలు పూర్తిగా సాగు చేయడం తగ్గిపోయింది.అసోసియేట్ డీన్ ఎం. రెడ్డి శేఖర్ మాట్లాడుతూ.. కార్పొహైడ్రేట్లు అధికంగా ఉండే వరి, గోధుమ రకాలు తింటున్నామే కానీ అన్ని రకాల పోషకాలు గల సజ్జలు రాగులు ఊదలు జొన్నలు వంటి చిరుధాన్య పంటలను పూర్తిగా మర్చిపోయాం. పురుగు మందులు కలుపు మందులు వాడటం వల్ల భూమి తన సహజ స్థితిని కోల్పోయి విషతుల్యమైనది నేల ఆరోగ్యం కాపాడాలన్నా.. భావితరాలకు మంచి ఆహారం ప్రకృతిని సహజ పంటలను అందించాలన్నా ప్ర.తి రైతు తనకున్న విస్తీర్ణంలో కొంత భాగం చిరుధాన్యాలను పండించాలి వీటిని ప్రధాన పంటలుగా గానే కాకుండా దీక్షలు సేమియా ఉండలు, స్నాక్స్ గా పిల్లలకు అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఐ ఆర్ ఏ యు శాస్త్రవేత్తలు డాక్టర్.వేమన, డాక్టర్ వై. రెడ్డిరామ్, డాక్టర్.సుబ్రమణ్యం, డాక్టర్ ఏ.రాజేష్, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.శ్రీనివాసులు, డాక్టర్ పి. సుధాకర్,అనిల్ కుమార్, ఏపీ సీ ఎన్ ఎఫ్ డి పి ఎం షణ్ముగం, వ్యవసాయ అధికారి సి. విజయ భాస్కర్, ఏ ఈ ఓలు అమీర్, భరత్ గణేష్,ప్రజ్ఞ, ఆర్ ఎస్ కె సిబ్బంది, ఏపీ సీ ఎన్ ఎఫ్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

# మే నెలలో 1.21 కోట్ల శ్రీవారి లడ్డూల విక్రయం

### రికార్డు స్థాయిలో ప్రసాదాల పంపిణీ -- నాణ్యతకు పెద్దపీట వేస్తున్న టీటీడీ పోటు విభాగం

ప్రజాభూమి ప్రతినిధి తిరుమల



కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానంతరం భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వీకరించే శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయాలు ఈ ఏడాది మే నెలలో రికార్డు స్థాయికి చేరుకున్నాయి. భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో టీటీడీ లడ్డూ ఉత్పత్తిని కూడా విస్తృతంగా పెంచి, ఎలాంటి కొరత లేకుండాప్రసాదాలను అందిస్తోంది. ఈ ఏడాది మే నెలలో మొత్తం 1,21,35,528 లడ్డూలు విక్రయమయ్యాయి. గత రెండేళ్లతో పోలిస్తే ఈ ఏడాది లడ్డూల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. 2024 మే నెలలో 1.01 కోట్ల లడ్డూలు విక్రయమవ్వగా, 2025లో 1.10 కోట్లకు పెరిగాయి. ప్రస్తుతం 2026లో 1.21 కోట్లకు పైగా విక్రయాలు నమోదవడం విశేషం. శ్రీవారి ప్రసాదాల తయారీలో నాణ్యతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్న టీటీడీ రోజుకు సగటున 4.08 లక్షల లడ్డూలను తయారు చేస్తోంది. సాధారణ రోజుల్లో 4 లక్షల నుంచి 4.5 లక్షల వరకు లడ్డూలు తయారవుతుండగా, ప్రత్యేక సందర్భాల్లో ఉత్పత్తిని మరింత పెంచుతోంది. అత్యంత పవిత్రమైన శ్రీవారి ప్రసాదమైన లడ్డూల తయారీ కోసం రోజువారీగా 68 టన్నులకు పైగా ముడి పదార్థాలను వినియోగిస్తోంది. రోజుకు సుమారు 32 టన్నుల చక్కెర, 16 టన్నుల శెనగపిండి, 16 టన్నుల నెయ్యి, 3.5 టన్నుల జీడిపప్పు, 2 టన్నుల ఎండుద్రాక్ష, 400 కిలోల యాలకులు, 800 కిలోల కలకండ వినియోగిస్తున్నారు. ఒక్క చిన్న లడ్డూ తయారీకి సగటున 167 నుంచి 170 గ్రాముల ముడి పదార్థాలను ఉపయోగిస్తున్నారు. ఇందులో సుమారు 78 గ్రాముల చక్కెర, 39 గ్రాముల శెనగపిండి, 36 గ్రాముల నెయ్యి, 7 గ్రాముల జీడిపప్పు, 3 గ్రాముల ఎండుద్రాక్ష తదితర పదార్థాలు ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తిరుపతి లడ్డూకు భారత ప్రభుత్వం జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జీఐ) గుర్తింపును మంజూరు చేసింది. అదేవిధంగా లడ్డూ తయారీ, విక్రయాలకు సంబంధించి ఆహార భద్రత మరియు ప్రమాణాల సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) లైసెన్స్ కూడా టీటీడీకి లభించింది. దీంతో శ్రీవారి లడ్డూ నాణ్యత, ప్రామాణికత మరింత బలోపేతమైంది. ప్రసాదాల తయారీలో ఉపయోగించే ముడి పదార్థాల్లో ఎలాంటి మలినాలు లేకుండా చూసేందుకు శ్రీవారి పోటులో రెండు అత్యాధునిక కృత్రిమ మేధ ఆధారిత రంగు వర్గీకరణ యంత్రాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ముడి పదార్థాల్లోని మలినాలను తొలగించి అత్యుత్తమ నాణ్యత గల ముడి సరుకులను మాత్రమే వినియోగిస్తున్నారు. అలాగే పోటు విభాగానికి అవసరమైన అన్ని ముడి సరుకులను కొనుగోలు విభాగం సేకరించి, ప్రయోగశాల పరీక్షలు నిర్వహించిన అనంతరమే వినియోగానికి అనుమతిస్తోంది. శ్రీవారి ప్రసాదాల తయారీలో 1950, 1951 సంవత్సరాల్లో టీటీడీ ఆమోదించిన సంప్రదాయ దిట్టం ప్రమాణాలను నేటికీ ఖచ్చితంగా పాటిస్తున్నారు. నిత్య, వార, పక్ష, మాస, నక్షత్ర, సాలకట్ల ఉత్సవాలకు అనుగుణంగా సుమారు 20 రకాల అన్నప్రసాదాలు, 25 రకాల పణ్యారాలను సిద్ధం చేస్తున్నారు. శ్రీవారి పోటులో రెండు షిఫ్టుల్లో సుమారు 700 మంది శ్రీవైష్ణవ బ్రాహ్మణులు భక్తి శ్రద్ధలతో 24 గంటలూ సేవలందిస్తూ లడ్డూ ప్రసాదాల తయారీలో పాల్గొంటున్నారు. వీరికి టీటీడీ సిబ్బంది, పర్యవేక్షకులు సహకరిస్తున్నారు. లడ్డూ తయారీ ప్రక్రియలో భాగంగా బూంది పోటు, పడి పోటు, అదనపు పోటు, అంతర్గత పోటు వంటి ప్రత్యేక విభాగాలు పనిచేస్తున్నాయి. రోజుకు 15 టన్నుల శెనగపప్పును పిండిగా మార్చే ఫ్లోర్ మిల్, 2,10,000 కిలోల సామర్థ్యం గల నెయ్యి నిల్వ ట్యాంకులు, 30 టన్నుల సామర్థ్యం గల గ్యాస్ ప్లాంట్, 2 నుంచి 7 రోజుల వరకు ముడి సరుకులు నిల్వ ఉంచగల ఉగ్రాణం, కన్వేయర్ బెల్ట్ వ్యవస్థ ద్వారా బూంది తరలింపు వంటి ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. భక్తుల సౌకర్యార్థం తిరుమలలోని లడ్డూ సముదాయంలో 56 కౌంటర్ల ద్వారా మూడు షిఫ్టుల్లో 24 గంటలూ లడ్డూల విక్రయం, పంపిణీ జరుగుతోంది. అదనపు లడ్డూల కొనుగోలు కోసం డిజిటల్ చెల్లింపులతో పనిచేసే కియోస్క్ యంత్రాలను కూడా ఏర్పాటు చేశారు. దర్శనం పొందిన ప్రతి భక్తునికి ఒక లడ్డూను ఉచితంగా అందజేస్తున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే రోజుల్లో ఎలాంటి కొరత రాకుండా 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూల వరకు ప్రత్యేక నిల్వ సిద్ధంగా ఉంచుతున్నారు. ఇటీవలి కాలంలో శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి మరింత మెరుగుపడటంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాణ్యత, సంప్రదాయం, భక్తి భావనల సమ్మేళనంగా నిలిచిన శ్రీవారి లడ్డూ ప్రసాదం తిరుమల మహత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెబుతోంది.

## పల్లె వీక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.



వెంకటగిరి నియోజకవర్గం, కలువాయి మండలం, కుల్లూరు గ్రామములో విజయవంతంగా "పల్లె వీక్షణ" కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మరియు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శక్ల పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ?వెంకటగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సత్వర పరిష్కారం చూపే దిశగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ , జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మరియు ఇతర అధికారులతో కలిసి కలువాయి మండలములో కూల్లూరు విస్తృతంగా పర్యటించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీ సెంటర్లు, మరియు చెక్ డ్యామ్‌లను వారు స్వయంగా పరిశీలించారు.

ఈ పర్యటనలో ప్రస్తావించిన ముఖ్య అంశాలు మరియు తీసుకున్న నిర్ణయాలు:

గ్రామాభివృద్ధికి భారీ నిధులు: పల్లె వీక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. 6.80 కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ఆసుపత్రికి రూ. 36 లక్షలు, ఎఫ్‌డిఆర్ పనులకు రూ. 1.23 కోట్లు, మరియు రాపూరులో అభివృద్ధి పనులకు రూ. 30 లక్షలు కేటాయించడం జరిగింది.

నకిలీ రిజిస్ట్రేషన్లు, దొంగ పట్టాలపై ఉక్కుపాదం: ఎస్సీ, ఎస్టీ మరియు భూమిలేని పేదల భూములను ఆక్రమించి నకిలీ పత్రాలు, దొంగ పట్టాలు సృష్టిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. అలాంటి వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని, భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయం మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి: నెల్లూరు జిల్లాలో 'ఛాంపియన్ ఫార్మర్' స్కీం కింద మామిడి సాగులో కవర్లు వాడి ఎకరానికి అదనంగా ఒక టన్ను దిగుబడి, కేజీకి రూ. 10-15 అదనపు లాభం పొందుతున్న విధానాన్ని రైతులందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం, పశువులకు కృత్రిమ గర్భధారణ ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టేలా నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకే పాలన అందించాలన్న సదుద్దేశంతో నిర్వహించిన ఈ



గ్రామ సభలలో వచ్చిన ప్రతి ఆర్జీని, ఫిర్యాదును ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రత్యేక పోర్టల్‌లో నమోదు చేసి, యూనిక్ నెంబర్ కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాబోయే 30 రోజుల్లో ఈ సమస్యలన్నింటినీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ. ప్రజలకు హామీ ఇచ్చారు. అదే విధంగా ఈ మండలములో 9 మందికి 9 లక్షల 48 వేలు రూపాయలతో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేశారు.

## సూర్యప్రభపై సారంగపాణిగా భక్తులను కటాక్షించిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు

### దివ్య తేజోమయ రూపంలో స్వామివారి దర్శనం

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం ఉదయం స్వామివారు సారంగపాణి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దివ్య దర్శనమిచ్చి అనుగ్రహించారు. సూర్యకిరణాల తేజస్సును తలపించే ఈ వాహనసేవలో స్వామివారి అపూర్వ రాజసం భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. కర్పూరహారతులతో మార్మోగిన నారాయణవనం స్వామివారి విహార మార్గమంతా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ గోవింద నామస్మరణలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, మంగళ వాయిద్యాలు ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**సూర్యనారాయణుని మహిమను చాటిన సూర్యప్రభ వాహనం**

సకల జీవరాశులకు చైతన్యాన్ని ప్రసాదించే సూర్యుడు ఆరోగ్యప్రదాత, జీవనాధారం. సూర్య మండల మధ్యలో విరాజిల్లే శ్రీమన్నారాయణుడే సూర్యనారాయణుడని శాస్త్రాలు పేర్కొంటాయి. ఈ మహాతేజోమయమైన సూర్యప్రభ వాహనంలో స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సత్సంతాన ప్రాప్తి కలుగుతాయని పురాణాలు విశదీకరిస్తున్నాయి.

**రాత్రికి చంద్రప్రభ వాహనసేవ**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 7 గంటలకు స్వామివారు చంద్రప్రభ వాహనంపై విహరించి భక్తులను ఆశీర్వదించనున్నారు.

జూన్ 04న రథోత్సవం -- శ్రీవారి కల్యాణోత్సవం వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత వైభవోపేత ఘట్టమైన రథోత్సవం జూన్ 04న ఉదయం 7.45 గంటలకు నిర్వహించనున్నారు.అనంతరం రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ, రాత్రి 8.30



గంటలకు శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరుగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ నాగరాజు, చెంగల్‌రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, శ్రీవారి సేవకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శభాష్ కలెక్టర్ సారు... పేద ప్రజల మనసు తెలిసిన తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి విన్నమాల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులకు చెందిన భూమిని నిషేధిత జాబితా 22/ఏ నుండి తొలగించి పట్టా జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బుధవారం సూళ్లూరుపేట డివిజన్, నాయుడు పేట మండలం, విన్నమాల గ్రామానికి చెందిన పల్లమాల చంద్రపాల్ కు చెందిన 0.85 సెంట్ ల భూమికి సంబంధించి భూ హక్కు పట్టాను నాయుడు పేట మండల తహశీల్దార్ ద్వారా స్వయంగా బాధితుని ఇంటి వద్దకు వెళ్ళి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాయుడుపేట మండలం, విన్నమాల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు పల్లమాల చంద్రపాల్ అతని భార్య తమ గ్రామం లోని సర్వే నెం:344-4 నందు గల 0.85 సెంట్ ల భూమిని నిషేధిత జాబితా 22/ఏ దేవాదాయ శాఖ భూమిగా కింద పొరపాటుగా చేర్చడం జరిగిందని, తమ భూమి వివరాలను పరిశీలించి తిరిగి అప్పగించాలని గత 5 సం.ల నుండి దరఖాస్తు చేస్తున్న ఎటువంటి ఫలితం లేదని తెలిపియున్నారు. సదరు భూమికి సంబంధించి వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన పిదప గత 6 నెలల క్రితం నివేదికను దేవాదాయ శాఖ కమిషనర్ కు సమర్పించి, సదరు భూమి పల్లమాల చంద్రపాల్ కు చెందినదిగా నిర్ధారించి ఆ భూమిని నిషేధిత జాబితా నుండి తొలగించి బాధితుల పేరు పై పట్టా జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఇంకా ఎవరికైనా భూ సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించి న్యాయం చేసే ప్రయత్నం చేస్తానన్నారు.

## నూజివీడులో ముమ్మరంగా వాహనాల తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి–నూజివీడు

నూజివీడు పట్టణంలోని ప్రధాన కూడలి అయిన బస్టాండ్ సెంటర్ వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కృష్ణవేణి, ప్రవీణ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ, సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు.హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు.(త్రిబుల్ రైడింగ్), డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడటం (మొబైల్ డ్రైవింగ్) వంటి ప్రమాదకర చర్యలపై నిఘా పెట్టారు. వయస్సు నిండకుండానే వాహనాలు నడుపుతున్న మైనర్లను, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు (ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్) చూపించని వాహనాలను పరిశీలించారు.తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఎటువంటి సరైన పత్రాలు లేని పలు వాహనాలను అధికారులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

గ్రంథాలయంలో పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన "వేసవి విజ్ఞాన తరగతులు" కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు బడేటి రాధాకృష్ణయ్య, ఘంటా పద్మశ్రీ ప్రసాద్ సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అభిషేక్ గౌడ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.వేసవి విజ్ఞాన తరగతుల ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తి, సృజనాత్మకత మరియు విజ్ఞాన వికాసం పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర కీలకమని వక్తలు పేర్కొన్నారు.

## ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆగిరిపల్లి తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ సూచించారు. బుధవారం మండల కార్యాలయంలో రాజకీయ పార్టీల మండల నాయకులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదుతో పాటు, ఓటరు వివరాల సవరణలు, అభ్యంతరాల స్వీకరణ మరియు పరిష్కార ప్రక్రియపై చర్చించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు. సమావేశంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేసవి ఉష్ణోగ్రతలపై జాగ్రత్త వహించాలి:డాక్టర్ చప్పిడి.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

వేసవి ఉష్ణోగ్రతలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జాయింట్ కోశాధికారి రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు గాంధీ నగర్ లో శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం కమిటీ అధ్యక్షులు కే రవిచంద్రశేఖర్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గత 15 రోజులగా కోనసాగుతున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి డాక్టర్ చప్పిడి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఉదయం 11 గంటల నుంచి సాయం కాలం ఐదు గంటల వరకు బయటకు రాకుండా ఉంటే మంచిదని పెద్దలు వృద్ధులు జాగ్రత్తలు పాటించి చెవులకి క్లాత్ కట్టుకోవడం తప్పనిసరి పరిస్థితుల్లో టోపీ గాని గొడుగు గాని వేసుకుని వస్తే కొంతవరకు ఉపశమనం కలుగుతుందని ఎక్కువగా మంచినీరు మజ్జిగ వంటి ద్రౌపదార్థాలు తాగితే మంచిదని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు ప్రజలందరికీ అమ్మదయ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మిత్రులు పాల్గొన్నారు

## జిల్లాలో నిర్దేశిత గడువులోగా ఇంటింటా జనగణన, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

జిల్లాలో ఇంటింటా జనగణన, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్– సర్ (ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ) ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా ఎలాంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.ఇంటింటా జనగణన, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్– సర్ అంశాలపై బుధవారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్..ఈఆర్ఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు ఇతర క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత మే నెల 01 నుంచి 31 వరకు జరిగిన ఇంటింటా జనగణన నమోదు ప్రక్రియను ప్రభుత్వం జూన్ 06 వరకు పొడిగించిందన్నారు. ఈ ఇంటింటా జనగణనపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జూన్ 06లోపు వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే ఈ నెల 05 నుంచి జిల్లాలో ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్ కార్యక్రమాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని బీఎల్వోలు తప్పనిసరిగా ప్రతి ఇంటిని సందర్శించి, ఓటర్ల వివరాలను సేకరించి వాటిని 2002 ఓటరు జాబితాతో క్షుణ్ణంగా మ్యాపింగ్ చేయాలన్నారు. ఈ అంశంపై బిఎల్వోలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని వివిధ పార్టీల బూత్ ఏజెంట్ (బిఎల్ఏ)లకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇంకా 4.99 లక్షల గృహాల మ్యాపింగ్ చేయాల్సి ఉందని, ఈ ప్రక్రియపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జూన్ 18 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓలు తమ పరిధిలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఈ మ్యాపింగ్ ప్రక్రియ అంతా సజావుగా సాగేలా వారి సహకారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పే నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్స్ సెక్షన్ సూపరింటెండెంట్ ఎం. జగన్నాథం, ఎలక్షన్ డిటీ తేజా ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో అక్రమ మట్టి తవ్వకాలపై ఉక్కుపాదం

- అనుమతులు లేకుండా తవ్వకాలు, రవాణాపై గనుల శాఖ కఠిన చర్యలు
- జేసీబీ, 2 లారీలు, 5 ట్రాక్టర్లు సీజ్.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై గనుల శాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఏ.డి. మైన్స్ అధికారి అశోక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపడుతూ, రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాల కోసం వినియోగిస్తున్న ఒక జేసీబీ, రెండు లారీలు, ఐదు ట్రాక్టర్లను అధికారులు సీజ్ చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దాడులు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ మట్టి తరలిస్తున్న వాహనాలను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, అక్రమ మట్టి తవ్వకాలు ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు కూడా ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. గనుల శాఖ అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ మట్టి తవ్వకాలు లేదా రవాణా జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ తవ్వకాల సమాచారాన్ని ప్రజలు అధికారులకు అందించి సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై గనుల శాఖ ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్న నేపథ్యంలో, కొత్తపేటలో చేపట్టిన ఈ చర్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్రమ తవ్వకాల నియంత్రణకు అధికారులు మరిన్ని తనిఖీలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## జిల్లాలో భూగర్భ జలాల రీఛార్జ్ షాఫ్ట్‌లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించాలి

### జలధార–జలహారతి కార్యక్రమంపై అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష.



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

జిల్లాలో జలధార– జలహారతి కార్యక్రమంలో భాగంగా భూగర్భ జలాల రీఛార్జ్ షాఫ్ట్ లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.. కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశమందిరంలో బుధవారం జలధార– జలహారతిలో పనుల ప్రగతిపై జిల్లా కలెక్టరు సమీక్ష అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాల మట్టాలు పెంచేందుకు జలధార–జలహారతి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో జిల్లాలో భూగర్భ జలాల రీఛార్జ్ షాఫ్ట్ లు ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాలను గుర్తించి, వాటి ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లాలో జలధార– జలహారతి కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టి నీటినిల్వ సామర్థ్యం గతం కన్నా పెరిగేలా పనులు పూర్తి చేసినప్పుడే జలధార కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలన్నారు. ఈనెల రెండవ వారం నుండి వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. పనులు ప్రారంభించక ముందు, పనులు పురోగతిలో ఉన్నప్పుడు, పూర్తి ఐన తరవాత ఫోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులలో ఇంకా ప్రారంభించని పనులన వెంటనే ప్రారంభించాలన్నారు.ఈ సమావేశంలో డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, అదనపు పిడి రాజశేఖర్, భూగర్భ జల శాఖ డిడి కోదండరావు, , డ్వామా, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీఓలు, ఏపీవో లు, తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ బూత్ లెవల్ లెవల్ ఏజెంట్లకు ఎస్ ఐ ఆర్ పై అవగాహనా సమావేశం.



ప్రజాభూమి ప్రతినిధి–వి.ఆర్.పురం.

మండలంలోనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ఇంటి వద్ద చింతూరు, ఎటపాక, కూనవరం, విఆర్ పురం, మండకాలకు సంబందించిన ముఖ్య నాయకులు, బి ఎల్ ఏల కు, వైయస్సార్ కాంగ్రస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు, ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై అవగాహనా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి , ఎస్ ఐ ఆర్ టాస్క్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ వాముశెట్టి పరమేశ్వరావు ముఖ్య అతిధులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బి ఎల్ ఏ లకు ఓటర్ లిస్ట్ పై, ఫామ్ 6,7,8, వాటర్ సవరణ ఎన్యూమరేషన్ లపై అవగాహన కల్పించారు. దొంగ ఓట్లు తీసివేసే కార్యక్రమం లొ బి ఎల్ ఏ లు ఎక్టివ్ గా ఉండాలని, రెండు మూడు చోట్ల ఓటర్ ని కనిపెట్టాలని వారన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలొ ప్రస్తుత ప్రభుత్వం విఫలమయిందని, ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండకట్టాలని రానున్న స్థానిక ఎన్నికలలో వైస్సార్సీపీ బలపరచిన అభ్యర్థులు అందరు గెలిచేలా నాయకులు కార్యకర్తలు కృషి చెయ్యాలని వారన్నారు. ఈ కార్యక్రమంలొ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, చింతూరు జడ్పీటీసీ కూనవరం ఎంపీపీ జిల్లా కమిటి సభ్యులు మాజీ సర్పంచ్, ఎంపీటీసీ వివిధ హోదాలో వున్నా నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనపై వైఎస్సార్సీపీ విమర్శలు

### రావులపాలెంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ఆవిష్కరణ.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

"చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" అనే నినాదంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రావులపాలెంలోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సంక్షేమం, అభివృద్ధి పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి వారి విశ్వాసాన్ని దెబ్బతీసిందని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి సారించకుండా ప్రచార కార్యక్రమాలకే పరిమితమైందని పేర్కొన్నారు. గత రెండేళ్లలో ప్రజలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించలేదని, ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యలు, సంక్షేమ పథకాల కోతలు ప్రజల్లో నిరాశను కలిగించాయని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలైన పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిలిపివేయడం వల్ల సామాన్య ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడిందని నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే పాలన కోసం వైఎస్సార్సీపీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోస్టర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు.

### వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్లు విడుదల చేసిన వైసీపీ శ్రేణులు.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

కూటమి ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన నేపథ్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు"అనే పోస్టర్‌ను రామచంద్రపురం పట్టణ వైసిపి కార్యాలయం వద్ద భారీ వైసీపీ శ్రేణులుతో రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, ఆపార్టీ నేతలు కార్యకర్తల చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం, గత రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రాష్ట్రంలో చోటుచేసుకున్న పరిణామాలు, అలాగే రామచంద్రపురం నియోజకవర్గానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు,స్థానిక అంశాలపై ఇంచార్జ్ సూర్య ప్రకాష్ తన అభిప్రాయాలను వెల్లడించారు.

## రామచంద్రపురం పట్టణంలో త్రాగునీటి అభివృద్ధి పనులకు శ్రీకారం





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు రూ.51.90 లక్షల వ్యయంతో నాలుగు తాగునీటి పైప్‌లైన్ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈమేరకు కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో,మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సరళావతి, మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కె వి ఆర్ రాజు తదితరులు పాల్గొని పనులకు తమతమ చేతుల మీదుగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆర్డీవో సరళావతి మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయిన అనంతరం సంబంధిత వార్డుల ప్రజలకు నాణ్యమైన తాగునీటి సరఫరా మరింత మెరుగుపడుతుందని తెలిపారు.సత్యం మాట్లాడుతూ, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని దశలవారీగా చేపడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.2వ వార్డు కొత్తూరు రోడ్డులో 110 మి.మీ హెచ్‌డిపిఈ పైప్‌లైన్ ఏర్పాటు పనికి రూ.3.75 లక్షలు.23వ వార్డు శివాలయం వెనుక వీధిలో 110 మి.మీ పైప్‌లైన్ ఏర్పాటు పనికి రూ.4.45 లక్షలు.9వ వార్డు జల్లిపేటలో ద్రాక్షారామ మెయిన్ రోడ్ నుండి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వరకు 110 మి.మీ హెచ్‌డిపిఈ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.28.70 లక్షలు.6వ వార్డు శీలంవారి సావరం మెయిన్ రోడ్డులో మహాత్మానగర్ నుండి పంపన శ్రీనివాస్ ఇంటి వరకు 110 మి.మీ హెచ్‌డిపిఈ పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.15.00 లక్షలు.ఈ నాలుగు పనులకు కలిపి రూ.51.90 లక్షల నిధులు కేటాయించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ శ్రీకాంత్, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, పట్టణ కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# మళ్లీ సీజ్ అయిన శ్రీనివాస నర్సింగ్ హోమ్

- జిల్లా వైద్యాధి కారీ ఆకస్మిక తనిఖీల్లో వెలుగు చూసిన నకిలీ వైద్య దృశ్యాలు
- వైద్యశాలను మందుల షాపును సీజ్ చేసిన అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి–వెలేరుపాడు

మండల కేంద్రమైన వేలేరుపాడు లోని శ్రీనివాస నర్సింగ్ హోమ్ను బుధవారం జిల్లా వైద్యాధికారి శోభారాణి ఆకస్మిక తనిఖీలు చేసి ఆసుపత్రితో పాటు మెడికల్ షాపును సీజ్ చేసిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కనీస అర్హతలు లేకుండా అమాయక ప్రజలకు కనీస అర్హతలు లేని వ్యక్తులతో మందుల విక్రయాలు, వైద్యం అందిస్తున్న సంఘటనలను స్వయంగా చూసిన వైద్యాధికారిణి శోభారాణి అడిషనల్ వైద్యాధికారి సురేష్ కుమారులు వైద్య సేవలో ఇంత దారుణమా అన్న ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూ స్థానిక రెవిన్యూ అధికారులకు పోలీసులకు సమాచారం ఇచ్చి వారందరు సమక్షంలో అక్రమ వైద్యశాలను రెండోసారి సీజ్ చేయటం జరిగింది. వైద్యాధికారిణి శోభారాణి తనిఖీకి వచ్చిన సమయంలో కనీస అర్హత లేని ఓ యువకుడు మందుల షాపులోని మందులను విక్రయించటం, కనీస విద్యార్హతలు లేని కాంపౌండర్ల చేత ఐవీలు ఎక్కించడానికి స్వయంగా చూసిన అధికారిని వైద్యశాల



నిర్వాహకుడు పై ఆగ్రహం వ్యక్తం చేసి ఇంత దారుణమైన వైద్యం అందించటం ఏమిటని ప్రశ్నించారు. ఇదే కాక ఆ మందుల షాపులోని మరెన్నో అట్ట పెట్టుల్లో మందులు కాలం చెల్లినవి ఉన్న సంగతిని స్వయంగా చూసిన అధికారులు ఆ కోణంలో సైతం కేసులు నమోదు చేసుకున్నారు. అనంతరం ఆసుపత్రికి పందుల షాప్ కి తాళాలు వేసి ఆ తాళాలను స్థానిక మెడికల్ ఆఫీసర్ అఖిల్ షరీఫ్ కు తాళాలను అప్పగించారు. గురువారం నాలుగో తేదీన డ్రగ్ ఇన్స్పెక్టర్ తో పాటు సంబంధిత అధికారులను పంపించి మందులను అక్కడ జరిగే నకిలీ వైద్యాలను విచారించి తదుపరి చర్యలకు సిఫారసు చేయనున్నట్లు జిల్లా వైద్యాధికారులు పేర్కొన్నారు. ఇదే శ్రీనివాస నర్సింగ్ హోమ్ ను 2024 జులై నెలలో ఓ గర్భిణీ స్త్రీ మృతికి కారణమైన కేసులో సీజ్ చేసిన సంఘటన విదిత మే, ఆకస్మిక తనిఖీలలో నకిలీ వైద్య విషయాలు బట్టబయలు కావడంతో రెండవసారి శ్రీనివాస నర్సింగ్ హోమ్ సీజ్ అవడం గమనార్హం!

# మిస్టర్ పేర్ని నానీ.. నిన్ను, నీ నాయకుడిని ప్రజలు తరమడం తథ్యం

- పెనమలూరులో కృష్ణాజిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశం
- వైసీపీ నేతల అరాచకాలపై గర్జించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజా భూమి ప్రతినిధి–పెనమలూరు

చారిత్రకంగా, రాజకీయంగా ఎంతో ప్రతిష్ఠ కలిగిన కృష్ణా జిల్లాను గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నేతలు సర్వనాశనం చేశారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం పెనమలూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమం పై నాయకులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ నేత పేర్ని నాని, మాజీ సీఎం జగన్ రెడ్డి వైఖరిపై నిప్పులు చెరిగారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడిన ముఖ్య అంశాలు:

దోపిడీయే పరమావధిగా పాలన: అధికారంలో ఉన్నన్ని రోజులు వైసీపీ నేతలు భూ కబ్జాలు, బియ్యం దోపిడీ, మట్టి, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడ్డారే తప్ప జిల్లా అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారు. నీచ రాజకీయాలకు కేరాఫ్ పేర్ని నాని: పదవుల కోసం ఎంతటి నీచానికైనా దిగజారే వ్యక్తి పేర్ని నాని. బందరు పోర్టు పూర్తి చేయకుంటే ముక్కు నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న నాని, ఐదేళ్లు మంత్రిగా ఉండి కనీసం రోడ్లు కూడా వేయించలేకపోయారు. డిపాజిట్లు లేకుండా ఓడించినా బుద్ధి రాలేదు: వైసీపీ అరాచకాలను గమనించే కృష్ణా జిల్లా ప్రజలు గత ఎన్నికల్లో వారికి డిపాజిట్లు కూడా రాకుండా ఓడించారు. నోరుంది కదా అని కూటమి ప్రభుత్వంపై, సొంత ఖర్చులతో రాజకీయం చేస్తున్న టీడీపీ నేతలపై పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రజలు వెంటాడి, వేటాడి తరిమికొట్టడం ఖాయం. రెండేళ్ల ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్దాం: కూట



మి ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో సాధించిన ప్రగతిని, అభివృద్ధిని ప్రతి బూత్ స్థాయిలో ప్రజలకు వివరించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కృష్ణా జిల్లాలో క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా పని చేయాలి. కమిటీల బలోపేతం – ఓటర్ల జాబితాపై నిఘా: జూన్ 15 నుండి జులై 14 వరకు ఓటర్ల జాబితా సవరణలకు అవకాశం ఉంది. గతంలో మన ఓట్లను తొలగించేందుకు వైసీపీ చేసిన కుట్రలను తిప్పికొట్టాం. ఇప్పుడు కూడా ప్రతి బూత్‌లో ఓట్లను సమగ్రంగా గుర్తించి, గ్రామ, మండల కమిటీలతో పాటు కుటుంబ సాధికార సమితులను బలోపేతం చేయాలి. సమగ్ర నివేదికతో జిల్లా అభివృద్ధి: కృష్ణా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, బందరు పోర్టు, విమానాశ్రయం అభివృద్ధిపై సమగ్ర నివేదిక తయారు చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సమర్పిస్తాం. స్థానిక యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం."వైసీపీ నేతలు ఇంకా బుద్ధి మార్చుకోకుండా దుర్మార్గపు ఆలోచనలతో, దిక్కుమాలిన ప్రేలాపనలకు పోతే.. జగన్ రెడ్డిని, జిల్లాలోని వైసీపీ నాయకులను ప్రజలు కుక్కని కొట్టినట్లు కొట్టి తరమడం ఖాయం!"సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు ఈ సమన్వయ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, అలాగే విదేశాల నుండి వచ్చి ప్రజాసేవలో ఉన్న వెనిగండ్ల రాము, నిత్యం ప్రజల్లో ఉండే నాయకులు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్, మండలి బుద్ధ ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు, ఇతర సీనియర్ నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర వికాసానికి నవ చేతన

- 0–6 ఏళ్ల చిన్నారులకు ప్రత్యేక స్క్రీనింగ్
- ఎదుగుదల ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు చర్యలు
- ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో కార్యకలాపాలు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ

చిన్నారులకు ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో వారి సమగ్ర వికాసానికి నవ చేతన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవచేతన కార్యక్రమంపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల్లో ఎదుగుదల ఆలస్యాలు, వైకల్యతను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభుత్వం నవచేతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్, డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల ఎదుగుదల స్థాయిని అంచనా వేయొచ్చన్నారు. చిన్నారుల శారీరక, మానసిక, భాషా, సామాజిక, స్వయం సహాయక నైపుణ్యాలను పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పిల్లల ప్రవర్తన, మాట, కదలికలు, సామాజిక నైపుణ్యాలను పరిశీలించి స్క్రీనింగ్ డేటాను



యాప్‌లో నమోదు చేస్తారన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన పిల్లలను వైద్య, ఇతర నిపుణుల వద్దకు రిఫర్ చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని.. మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం మూడేళ్లలోపు పూర్తవుతుందని వివరించారు. ఈ దశలో ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా చిన్నారులకు భద్రమైన జీవితాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఎదుగుదల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, ప్రత్యేక శిక్షణ అందించవచ్చని.. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ తదితరాలు పరస్పర సహకారంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శరత్, ఆర్బీఎస్‌కే పీవో డా. జి.మాధవి నాయుడు, సీడీపీవోలు భానుమతి, జ్యోత్స్న, లక్ష్మీ భార్గవి, సత్యవతి, పుష్పలత, కృష్ణకుమారి, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నిర్వహణ అనేది టీడీపీ బ్రాండ్

- ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు
- ప్రతిష్టాత్మకంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- జిల్లాకో ప్రత్యేక థీమ్... టూరిజం ప్రాంతాల వేదికగా యోగా డే
- జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు–యోగా నెలగా జూన్
- పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నేతల వ్యాఖ్యలు సరి కావు
- తమిళనాడుతో నాతో సహా వివిధ రాష్ట్రాల నేతలు ప్రచారం చేయలేదా..?
- మంచి పనులపై బురద జల్లడమే కొందరు పనిగా పెట్టుకున్నారు
- మీడియా కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ప్రతిష్టాత్మకంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కోటి మందితో ఈ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా యోగా డే నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర–2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. యోగాంధ్ర–2026 కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే కార్యక్రమాలను ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో వివరించారు. అలాగే ఇటీవల జరుగుతున్న పరిణామాల పైనా మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలకు యోగా బెస్ట్ మెడిసిన్. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసాన్ని అందించే సమగ్ర ఆరోగ్య సాధన యోగా. యోగాను మన జీవన విధానంలో భాగం చేసేందుకు యోగాంధ్ర ద్వారా ప్రయత్నిస్తున్నాం. ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర–2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యం. ఈ ఏడాది 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు యోగాను అనుసరించాలని చెప్పడమే థీమ్ ఉద్దేశం. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు. ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారాలి. ఈసారి యోగాంధ్ర 2026ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. గతేడాది స్ఫూర్తిని కొనసాగించాలి. జూన్ 7 నుంచి 20 వరకు 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహి స్తాం. అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్ర మంలో కృష్ణానది వెస్ట్ బైపాస్ వంతెనపై 25 వేల మందితో యోగా ప్రదర్శన నిర్వహిస్తాం. ప్రతి జిల్లాకు ప్రత్యేక థీమ్ నిర్ణయించాం. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మంది పాల్గొనే కార్యక్రమాలు నిర్వహిస్తాం. రాష్ట్రంలోని 56 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించి




యోగా–టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి చారిత్రక ప్రాంతాలు వేదికలుగా ఈ యోగా కార్యక్రమం చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**విద్యాభ్యాసంతో పాటు యోగాభ్యాసానికి ప్రాధాన్యత**

"యువతలో, మహిళల్లో, విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణాంధ్ర–2047 విజన్‌లో భాగంగా యోగాను ప్రజారోగ్య ఉద్యమంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేస్తాం. ప్రస్తుతం ఉన్న ట్రైనర్ల సంఖ్యను 2.50 లక్షలకు పెంచేందుకు కార్యాచరణ చేపట్టాం. యోగాంధ్ర–2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాం. జిల్లా స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రచారం, నిర్వహణ ఏర్పాట్లకు ఈ నిధులు వినియోగిస్తాం. అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశాం. యోగాను ఒక్కరోజు కార్యక్రమంగా పరిమితం చేయకుండా 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తాం. రాష్ట్రంలో ఒక కోటి మంది క్రమం తప్పకుండా యోగా చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీ యోగా ప్రచార పరిషత్, సంజీవని యాప్, హ్యాబిల్డ్ వాట్సాప్ కమ్యూనిటీల ద్వారా నిరంతర శిక్షణ చేపడుతున్నాం. జూన్ నెల మొత్తాన్ని 'యోగా నెల'గా ప్రకటించాం. దీనిని సక్సెస్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సాయం తీసుకుంటున్నాం. ప్రతి ఇంటికి యోగా చేరేలా మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు రూపొందించారు. సాధారణ యోగా ఆసనాలు, వ్యాధి నివారణ, రోజువారీ సాధన, యోగా సందేహాలకు సమాధానాలు వంటి అంశాలపై 168కు పైగా వీడియోలు అందుబాటులో ఉన్నాయి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్ ఉచితంగా ప్రజలకు చేరువ చేయాలి. వాట్సాప్ నంబర్ 81424 04888కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు వస్తాయి. స్కూళ్లు, కాలేజీల్లో యోగాను చదువులో భాగం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయగలిగితే ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దగలం. యోగాంధ్ర–2026 కోసం యోగాంధ్ర పోర్టల్‌ను ప్రారంభించాం. మహిళలు, విద్యార్థుల్లో యోగాపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని సంజీవని ప్రాజెక్టుకు కూడా లింక్ చేసేలా చర్యలు చేపడుతున్నాం. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్ సద్గురు జగ్గీ వాసుదేవ్, బ్రహ్మకుమారీస్, దాజీ, బాబా రామ్ దేవ్ లాంటి విశిష్ట వ్యక్తుల భాగస్వామ్యం తీసుకుంటున్నాం. ప్రకృతి ఆశ్రమం నిర్వహిస్తున్న మంతెన సత్యనారాయణ రాజు సేవలు కూడా వినియోగించుకుని యోగాను ఇంటిగ్రేట్ చేస్తాం. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ఈ యోగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ చేపడుతున్నాం.

## గ్రామ సభలు సద్వినియోగం చేసుకోండి

–కాజులూరు తహసిల్దార్ ఠాగూర్.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి నెల కాజులూరు మండల పరిధిలో గల గ్రామాల్లో ఆయా చోట్ల నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు తమ తమ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వచ్చి ఆయా గ్రామసభల్లో సద్వినియోగం చేసుకోవాలని కాజులూరు మండల తహసిల్దార్ ఠాగూర్ పేర్కొన్నారు. ఈమేలకు బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కాజులూరు మండలంలో గత మే నెల నుండి నాలుగు వారాల్లో ప్రతి గురువారం నాలుగు సార్లు మండల స్థాయిలో వివిధ శాఖల అధికారులతో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎప్పటికే మండల పరిధిలో అయితపూడి ,తనుమళ్ళ,గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ గ్రామసభల్లో తమ తమ సమస్యలను, ప్రభుత్వ పథకాలు కోసం, అలా గే వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి ఏవైనా అర్జీలు ఇవ్వచ్చునని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తులు స్వీకరించిన తధానంతరం సమస్యను బట్టి త్వరితగరుతిన పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈనెల నాలువ తేదీ గురువారం ఉద యం 10 గంటల నుండి 1:00 వరకు ఆర్యవటం ,మధ్యాహ్నం రెండు గంటల నుండి ఐదు గంటల వరకు తర్లంపూడి గ్రామాల్లో తహసీల్దార్ అధ్యక్ష తన గ్రామ సభలు జరుగుతాయని పేర్కొన్నారు.

## మహిళల భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

–సైబర్ నేరాలు, పోక్సో చట్టంపై గ్రామస్తులకు సూచనలు

ప్రజాభూమి ప్రతినిధి–ఆగిరిపల్లి



మహిళలు, చిన్నారుల భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ సూచించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి. వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు బుధవారం నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఐ.వి. నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ చట్టాలు, పోక్సో చట్టం, నూతన క్రిమినల్ చట్టాలపై అవగా హన కల్పించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్–112, సైబ ర్ మోసాల ఫిర్యాదులకు 1930ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని చట్టాలు, భద్రతా చర్యలపై అవగాహన పొందారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం





ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండల పరిషత్ సమావేశ మందిరం నందు మేడవరపు వెంకట సత్య ఛాయా విజయలక్ష్మి , అధ్యక్షురాలు మండల ప్రజా పరిషత్ కామవరపుకోట వారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశము నిర్వహించారు. సమావేశమునకు కడిమి రమేష్ , జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు , (జడ్పీటీసీ ) కామవరపుకోట, ఉపాధ్యక్షులు. యం. పి.టి.సి సభ్యులు, కె.ఆర్.ఎస్ కృష్ణ ప్రసాద్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కామవరపు కోట, జి. ఎలీషా, తహసీల్దార్, కామవరపుకోట మరియు మండల ప్రత్యేక అధికారులు మరియు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,అన్ని శాఖల ప్రగతిని సమీక్ష నిర్వహించారు.

## సీఎం చంద్రబాబుతో ఓఎన్‌జీసీ చైర్మన్ మర్యాదపూర్వక భేటీ

–రాష్ట్రంలో ఓఎన్‌జీసీ కార్యకలాపాలపై ఇరువురి మధ్య చర్చ



ప్రజాభూమి ప్రతినిధి–అమరావతి

ఓఎన్‌జీసీ చైర్మన్ అరుణ్ కుమార్ సింగ్ ముఖ్య మంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయానికి వచ్చిన ఆయన రాష్ట్రంలో ఓఎన్‌జీసీ చేపడుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యకలాపాలపై ముఖ్యమంత్రికి వివరించా రు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా–గోదావరి డెల్టా బేసిన్‌లో సహజవాయువు, చమురు అన్వేషణ, వెలికితీత పనుల పురోగతి సహా వివిధ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో ఇంధన రంగం అభివృద్ధికి ఓఎన్‌జీసీ చేస్తున్న కృషిని, తదుపరి విస్తరణ ప్రణాళికల గురించి అరుణ్ కుమార్ సింగ్ సీఎంకు వివరించారు. ఓఎన్‌జీసీ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి సమకూరే ఆదాయం, ఉపాధి అవకాశాలు స్థానిక ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావంపై సీఎం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జీసీ మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా చూడాలని, తద్వారా ప్రాజె క్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఇంధ న భద్రతను పెంపొందించడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సామాజిక బాధ్యతగా ఓఎన్‌జీసీ సీఎస్ఆర్ నిధులను ఆయా గ్రామాల్లో ఖర్చు పెట్టాలని సీఎం సూచించారు. చమురు సహజవాయువు తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన ఓఎన్‌జీసీ చైర్మన్ కాకినాడ, గుంటూరులో కేన్సర్ చికిత్సల్లో వినియోగించే అధునాతన యంత్రాలను ఆస్పత్రులకు సమకూరుతున్నట్టు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, ఓఎన్‌జీసీ అధికారుల బృందం హాజరయ్యారు.